సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
మంగళవారం 03 డిసెంబర్ 2024 : పేజీలు 8

# సమస్యల పరిష్కారంలో అలసత్వం చేయకండి

## ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త, అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధికవడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలన్నారు. బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు.

"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో, ట్రైనీ ఐపీఎస్ అధికారి బుద్దా మహేష్ ఐపీఎస్ కూడా పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మూడు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ మోహన్ కృష్ణ విజ్ఞప్తి చేశారు ఆయన ఈరోజు యల్లమ రాజు చెరువును సందర్శించి చెరువు ఏ స్థాయిలో నీరు ఉందో సమీక్షించి ఇక్కడ ఎలాంటి చర్యలు భవిష్యత్తులో తీసుకోవాలో కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని లోతట్టు ప్రాంతాలలోని ప్రజలు ముఖ్యంగా చిట్వేలు పట్టణంలో గుంజన నది పరివాహక ప్రాంతం లో నివసిస్తున్న కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు తిరుపతి తిరుమల ప్రదేశాలలో భారీ వర్షాలు కురుస్తున్నందున మరో రెండు రోజులపాటు గుంజన నది ప్రవాహం పెరిగే ప్రమాదం ఉందని ఆయన ప్రజలకు తెలియజేశారు ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా తను 24 గంటలు అందుబాటులో ఉంటానని తనకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని తమ సిబ్బంది నాలుగు రోజుల నుండి రాత్రి పూట కూడా కార్యాలయంలోనే ఉంటునిత్యము పర్యవేక్షిస్తున్నారని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సుమని సీనియర్ అసిస్టెంట్ రాంబాబు వీఆర్వోలు భజంగారావు భాస్కర్ ఉదయ్ పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంతోనే

# గ్రామీణ రోడ్లకు మహర్దశ

## టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు





వీరబల్లి, మేజర్ న్యూస్‌బీ కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణ రోడ్లకు మహర్దశ అని టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం వీరబల్లి మండలంలో తాటిగుంటపల్లి గ్రామం నందు నాయినివారిపల్లి. కొత్తపల్లి, వీరబల్లి టౌన్ మరియు గడిగోట గ్రామపంచాయతీలోని రాచపల్లి నందు సిసి రోడ్లకు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు జగన్మోహన్ రాజు సోమవారం భూమి పూజ చేసి టెంకాయ కొట్టి పనులను ప్రారంభిం చారు. మండలంలోని మొదటిగా ఆయన తాటిగుంట పల్లి పంచాయతీలోని నాగిని వారి పల్లి, సిసి రోడ్డుకు టిడిపి మండల అధ్యక్షుడు భాను గోపాల్ రాజు, ఆ గ్రామ నాయకులతో కలిసి సిసి రోడ్డు కు టెంకాయ కొట్టి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం వీరబల్లి మండల కేంద్రంలోని టిడిపి నాయకులైన రెడ్డప్ప రెడ్డి 4లో

## పోరుమామిళ్లలో

# ఘోర రోడ్డు ప్రమాదం

## ఆటోను ఢీకొన్న ట్రావెల్ బస్సు ఇద్దరు మృతి




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలంలోని కాలువ కట్ట సమీపంలో ఆర్‌విటి ట్రావెల్ బస్సు ఆటోను ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. హైదరాబాదు నుండి నాగార్జున సాగర్ మీదుగా పోరుమామిళ్లకు వస్తున్న ఆర్వీటి ట్రావెల్ బస్సు కొమరోలు నుండి పోరుమామిళ్ళకు 6 మంది ప్రయాణికులతో వస్తున్న ఆటోను ట్రావెల్ బస్సు డ్రైవర్ అతివేగంతో వెనుక వైపు నుండి ఢీకొనడంతో ఇద్దరు మృతిచెందగా, నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న పోరుమామిళ్ల సిఐ శ్రీనివాసులు ఎస్సై కొండారెడ్డి లో సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. పోరుమామిళ్ల మండలంలోని రామేశ్వరం గ్రామానికి చెందిన పెద్ద రోశయ్య (65 ),అక్కల్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన సుబ్బయ్య (55) అను ఇరువురు సంఘటన స్థలంలో 6లో

# ఇచ్చింది తీసుకో.. లేకుంటే నీ బుద్ధిపుట్టినోడికి చెప్పుకో...

### తక్కువ తూకాలతో ..రేషన్ డీలర్ యేదేచ్ఛగా దోపిడి.. - కన్నెత్తి చూడని రెవెన్యూ అధికారులు.. పేద్దులపల్లి డీలర్ వింత వాదన.. ఉచితంగా ఇచ్చే బియ్యానికి మీకు సమాధానాలు చెప్పాలా... డబ్బాలు పెట్టే తూకం వేస్తాం.. బుద్ధి పుడితే తీసుకో లేకుంటే వెళ్ళిపో... గవర్నమెంట్ మాకు తక్కువగా ఇస్తుంది మీరు అడిగినట్లు ఇచ్చి నష్టపోవాలా..




బద్వేల్, మేజర్‌న్యూస్ : బి.కోడూరు మండలం పేద్దులపల్లె గ్రామానికి చెందిన రేషన్ డీలర్ వినియోగదారులకి ఇవ్వాల్సిన బియ్యం గాను దాదాపుగా రెండు మూడు కేజీలు తక్కువ తూకాలతో వేసి డీలర్ వినియోగదారుల సొమ్మును దోచుకుంటున్నాడు. ఆ రేషన్ షాప్ నందు 25 కేజీల బియ్యం వేస్తున్నప్పుడు దాదాపుగా రెండు మూడు కేజీలు తక్కువ వస్తున్నాయని 35 కేజీలు వేసినప్పుడు రెండు డీసులు పెట్టి 5 కేజీల వరకు తక్కువగా ఇస్తున్నాడని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కార్డుదారుడు రేషన్‌షాప్ డీలర్ నితూకాలు వేసేటప్పుడు డీసులు ఎందుకు పెడుతున్నావని దానివల్ల మాకు రేషన్ బియ్యం తక్కువగా వస్తున్నాయని ప్రశ్నించగా ఉచితంగా ఇచ్చే బియ్యాన్నికి కూడా మీకు సమాధానాలు చెప్పాలా అంటూ వినియోగదారులపై రేషన్ డీలర్ గొడవలకు దిగుతున్నాడు. మాకు గౌరవం నుంచే తక్కువ తూకాలతో ఉన్న బియ్యం బస్తాలను సరఫరా చేస్తున్నారని మీరు అడిగిన విధంగా ఇచ్చి మేము నష్టపోవాలా అని దబాయిస్తున్నారని పలువురు వినియోగదారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుల కోసం చిరుధాన్యాలు అయినా జొన్నలను రేషన్ షాపులనందు విక్రయిం చేందుకు తరలించగా వినియోగదారులు అడిగితేనే చిరుధాన్యాలు ఇవ్వాలని అధికారులు చెబుతుండగా ఈ రేషన్ డీలర్ కచ్చితంగా చిరుధాన్యాలు తీసుకుంటేనే బియ్యం ఇస్తాం లేకుంటే బియ్యం ఇచ్చే ప్రసక్తి లేదని గొడవకు దిగుతున్నారన్ని 2లో

# ఏపీజీబీ ఎంఎస్ఎంఈ సంస్థలను తరలించవద్దు

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: అభివృద్ధి చెందాలంటే వివిధ రకాల సంస్థలు పరిశ్రమలతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ చింతకొమ్మదిన్నె మండల కార్యదర్శి మడగలం ప్రసాద్, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నేడు రాయలసీమ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో తాసిల్దార్లకు వినతి పత్రాలు అందించే కార్యక్రమంలో భాగంగా, చింతకొమ్మదిన్నె మండలంలోని తాసిల్దార్ నాగేశ్వరరావుకు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్న కాలం నుంచి ఉమ్మడి రాష్ట్రాన్ని పరిపాలించినది రాయలసీమ వాసులేనని,అయినా రాయలసీమ వెనకబడే ఉందని దానికి కారణం అధికారం మాత్రమే రాయలసీమ వాసులకు ఇచ్చి, అభివృద్ధి అంతా కోస్తా, తెలంగాణ ప్రాంతాలలో జరిగిందని,విభజించిన ఆంధ్ర ప్రదేశ్ లో ఐనా రాయలసీమకు అభివృద్ధి చేస్తారని ఆశిస్తే! ఉన్న సంస్థలను తరలించకపోతున్నారని ఆయన ఆవేదన చెందారు. కడపలో ఉన్న ఏ సంస్థలను తరలించకపోవద్దని,కూటమి ప్రభుత్వంపై ఎంతో విశ్వాసం ఉన్న ఈ ప్రాంత ప్రజల నమ్మకాన్ని మంట కలపద్దని మరికొన్ని సంస్థలను ఈ ప్రాంతంలో నెలకొల్పి ప్రజా ఆదరణ పొందాలని ఆయన సూచించారు.

# ఈ - పంట కచ్చితంగా నమోదు చేసుకోవాలి : ఏఈఓ ఓబయ్య



గోపవరం, మేజర్‌న్యూస్: గోపవరం మండలం రచ్చయపేట రైతు సేవ కేంద్ర పరిధిలో పంట వేసిన ప్రతి రైతు తప్పకుండ ఈ- పంట నమోదు చేసుకోవాలి, మీకు రావాల్సిన పథకాలు అన్ని పంట నమోదు పై ఆధారపడి ఉంటుంది, అంతే కాకుండా పంట నమోదు అయితేనే రైతుగా గుర్తింపు పొందగలరు కాబట్టి ప్రతిరైతు పంట నమోదు చేసుకోవాలి అని ఆయన అన్నారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితిలలు బాగాలేవు కాబట్టి పంటల భీమా యొక్క ప్రీమియం కట్టుకోగలరు, అలాగే వరిపంట లొ కాలిబాటలు తీసుకొని, అక్కడ అక్కడ లింగాకర్షణ బుట్టలు, తెలుపు పసుపు పల్లెలు ఏర్పాటు చేసుకోండి దీని ద్వారా రైతులు పురుగులు, తెగుళ్లను రైతు ముందుగానే పసి గట్టి నాణ్యమైన పంటలుగా తీర్చి దిద్దుకోవచ్చు. పెట్టుబడి ఖర్చు తగ్గేవిదంగా పురుగు మందులు తగ్గించి కాషాయల పిచికారీ చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమం లొ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుధా, జ్యోతి, సుమతి, రైతులు పాల్గొన్నారు.

# ఓబుళరెడ్డి సతీమణి పార్థివదేహానికి నివాళులర్పించిన వైసీపీ జిల్లా అధ్యక్షులు



చెన్నూరు, మేజర్‌న్యూస్: చెన్నూరు మండలంలోని కొండపేట చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఓబుళరెడ్డి సతీమణి మరణించడం జరిగింది. ఆమె మరణవార్త తెలుసుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి కొండపేటలోని ఓబుళరెడ్డి ఇంటికి వెళ్ళి అమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన అయన ఓబుళరెడ్డిని ఓదార్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్సీపి కన్వీనర్ జి.ఎన్.భాస్కర్ రెడ్డి,ఎంపీపీ చీర్ల సురేష్ బాబు,ఎంపీటీసీ నాగిరెడ్డి,సర్పంచ్ తుంగా చంద్ర యాదవ్,వైసీపీ నాయకులు ముదిరెడ్డి సుబ్బారెడ్డి,ఎంపిటిసి నిరంజన్ రెడ్డి,స్థానిక వైసీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రతి రెండు సచివాలయాలకు నోడల్ అధికారి నియామకం

## బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి




బద్వేల్ మేజర్ న్యూస్. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి రెండు సచివాలయాలకు పురపాలక కార్యాలయం నుండి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించామని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ అవార్డు పరిధిలోనియమించిన నోడల్ ఆఫీసర్‌లు కేటాయించిన సచివాలయ సిబ్బందికి అన్నీ విధాల సహకారం అందిస్తూ ప్రజలకు సంబంధించిన అన్నీ రకాల పనులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.పన్నులు వసూలులో సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పన్నులు వసూలు వేగవంతం చేయాలన్నారు తమ కార్యాలయాలు ప్రజలను పలుమార్లు ఆఫీసు కు తిప్పకుండా సకాలంలో పనులు చేయాలని, ఎటువంటి పనులు పెండింగ్ పెట్టుకోరాదన్నారు.బర్త్ సర్టిఫికేట్లు ,డెత్ సర్టిఫికెట్ సంబంధించిన పనులు నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో అందించాలని సిబ్బందికి సూచించారు.సొంత గృహం లేని అర్హత గల లబ్ధిదారులను గుర్తించి వారికి .2.0 పథకం కిందనమోదు చేయించాలన్నారు కొత్తగారేషన్ కార్డులు, పెన్షన్‌ల అర్హులయిన లబ్ధిదారుల జాబితా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.నవంబర్ నెల ఒకటవ తారీఖు నుండి చనిపోయిన పెన్షన్ దారుల గుర్తించి వారిభార్యకు వితంతు పెన్షన్ మంజూరు చేయుటకు ప్రభుత్వము ఆదేశాలు ఇచ్చి నందున చనిపోయిన వారి వివరాలు సిద్ధం చేసి డెత్ సర్టిఫికెట్స్ కు దరఖాస్తు చేయించి సర్టిఫికెట్ లు సిద్ధముగా ఉంచుకోవా లని తెలిపారు.ఈ సమావేశం లో పురపాలక కార్యాలయ అన్నీ సెక్షన్ హెడ్ లు,సీనియర్ అసిస్టెంట్స్, అకౌంటెంట్ జూనియర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# హామీల అమలులో కూటమి సర్కార్ ఘోర వైఫల్యం

## ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మోసాలకు బ్రాండ్ అంబాసిడర్ అని, మాయ మాటలతో ఆయన ఎప్పుడూ ప్రజలను దగా చేస్తుంటారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీల పెంచనని చెప్పి, ఆరు నెలల్లోనే ట్రూ అప్ పేరిట రెండు సార్లు ప్రజలపై రూ.15 ,485.36 కోట్ల విద్యుత్ భారం మోపారని మండిపడ్డారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంపు వల్ల సామాన్య ప్రజలపై అదనపు భారం పడుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మరోసారి తన మార్కుతో నయవంచన చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ చంద్రబాబు చెప్పిన , జాబు గారంటీ- బాబు షూరిటీ నీ మరచిపోయి పేదలపై విద్యుత్ ,నిత్యవసర వస్తువుల ధరల బాదుడు మాత్రం గ్యారెంటీ అన్నారు. ఈ ఏడాది దీపావళికి రూ.6,072.86 కోట్ల భారం మోపగా తాజాగా పెంచిన చార్జీలతో జనవరి నెల నుంచి యూనిట్ కు రూ.2.19 పైసలు అదనంగా వినియోగదారులు చెల్లించాల్సి వస్తుందన్నారు. నమ్మించి మోసం చేస్తున్న ఈ సర్కారు పై ప్రజలను చైతన్య పరిచి పోరాటం చేస్తానని తెలిపారు.

# ఇచ్చింది తీసుకో.. లేకుంటే నీ బుద్ధిపుట్టినోడికి చెప్పుకో...

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు తక్కువతో తూకాలతో సరుకులు పంపిణీ చేస్తున్న విషయంపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని చెబితే మీకు చేతనైంది చేసుకో మీకు దిక్కున అధికారి చెప్పుకో ఏ అధికారి వచ్చి మమ్మల్ని ఏమి చేయలేరు అంటూ బహిరంగంగా డీలర్ చెప్పడం గమనార్హం. ఒకపక్క కూటమి ప్రభుత్వంలోని రేషన్ షాప్ సంబంధించిన వినియోగదారులకు డీలర్లు అక్రమాలకు పాల్ప దకూడదు అని చెబుతున్నప్పటికీ వారి ఆదేశా లను లెక్కచేయకుండా వినియోగదారులను ఇష్టానుసాను రీతిలో మాట్లాడుతూ పంపిణీ చేస్తున్నారు.అధికారులు మామూలు మత్తులో మునిగి రేషన్ షాపులు తనిఖీలు నిర్వహించ కుండా విన్నకుండంతో రేషన్ షాప్ డీలర్లు తక్కువతూకాలతో యేదేచ్ఛగా దోపిడీ కార్యక్రమం చేపట్టారు. మీరు ఎక్కువ మాట్లాడితే నేను తలుచుకుంటే మీ గ్రామంలో రేషన్ షాప్ లేకుండా చేస్తానని వినియోగదా రులను బెదిరిస్తున్నాడని రేషన్‌షాప్ డీలర్‌కి రాజకీయ నాయకులు అండదండలతో పాటు రెవెన్యూ సిబ్బంది ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయో ఏమో ఏ మాత్రం వినియోగదారులకు నిత్యావసర సరుకులు నా ఇష్ట ప్రకారమే పంపిణీ చేస్తాను లేకుంటే నీ దిక్కున చోట చెప్పుకో మనడంతో కార్డు వినియోగదారులు ఏమీ చేయలేక వారి చ్చిన తక్కువ ట్రూకాలతో బియ్యం తీసుకొని తిరుగు ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఇప్పటి కైనా తక్కువతూకాలతో పంపిణీ చేసి వినియోగదారుల బియ్యాన్ని దోచుకుంటున్న రేషన్ షాపును రెవెన్యూ అధికారులు తనిఖీ చేసి డీలర్ పై చర్యలు తీసుకోవాలని పలువురు వినియోగదారులు పేర్కొంటున్నారు.

# మున్సిపాలిటీలో పారిశుద్ధ పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి

## మున్సిపల్ కమిషనర్ రాముడు



పులివెందుల, మేజర్‌న్యూస్:గత కొద్దిరోజులుగా కురుస్తున్నటి వానలకు పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పారిశుద్ధ పనులు డ్రైనేజీ పనులు ఎప్పటికప్పుడు సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ రాముడు మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం మున్సిపల్ కమిషనర్ రాముడు ఆదేశానుసారం దోమల నిర్మూలనలో భాగంగా ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర ఆధ్వర్యంలో సోమవారం చిన్న రంగాపురం సచివాలయం పరిధిలోని బ్రాహ్మణ పల్లి నందు గ్యాంగ్ వర్క్ ఏర్పాటు చేసి బ్లీచింగ్ పౌడర్,మొలాతీయాన్ మరియు నీరు నిలిచి ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రబీ ఈ పంట నమోదు ప్రక్రియ

## పరిశీలించిన మండల వ్యవసాయాధికారి జిపి ఓబులేష్




పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : పెండ్లిమర్రి మండలంలోని రబీ 2024 సంవత్సరంలోని సాగుచేసిన పంటలను తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జిపి ఓబులేష్, తెలియపరిచారు. సోమవారం తీపిరెడ్డి పల్లె, గంగనపల్లె, వెల్లటూరు గ్రామాల్లో ఈ పంట నమోదు పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరిగినది. రైతులు ప్రధాన మంత్రి ఫసల్ బీమా క్రింద పంటలకు బీమా ప్రీమియం చెల్లించాలని, రైతులు ఇన్సూరెన్స్ చెల్లించే పంటలకు కచ్చితంగా ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. మండలంలో శనగ పంట 701, మినుము 463, నూగు 241, వేరుశనగ 62, ఎకరాలు ఈ పంట నమోదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి సిబ్బంది సాయి జ్యోతి, కృష్ణచైతన్య ప్రేమచందు పాల్గొన్నారు.

## వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజా దర్బార్‌కు పోటెత్తిన ప్రజలు



చిన్నమండెం, మేజర్ న్యూస్ : రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారి పల్లెలో తమ నివాసం నందు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను మంత్రివర్యులకు విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో నేడు ప్రజా దర్బార్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు వస్తున్నారన్నారు. మండల స్థాయి అధికా రులు ప్రజా సమస్యల నిర్లక్ష్యం చేయకుండా అక్కడికక్కడే పరిష్కరించి నట్లయితే ప్రజా దర్బార్ కు ఎక్కువ మంది ప్రజలు రారన్నారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలను మంత్రి స్వీకరించి సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేయడం జరిగింది.

## కంచరపల్లెలో పర్యటించిన మంత్రి



రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్: రాయచోటి మండల పరిధిలోని కంచరపల్లెలో సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజల కోరిక మేరకు ఆ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కంచర పల్లె గ్రామానికి చేరుకోగానే గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మంత్రిని గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ కంచరపల్లె గ్రామంలో అన్ని మౌలిక వసతులు కల్పించి గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని వారికి హామీ ఇచ్చారు.

## నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయండి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా అందించే నిత్యవసర సరుకులు ప్రజలకు సక్రమంగా సరఫరా చేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి మండల పరిధిలోని మాధవరం కస్పాలో నూతన రేషన్ షాప్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం నాణ్యమైన నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని రేషన్ షాప్ డీలర్లు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో వారికి రేషన్ సరఫరా చేయాలన్నారు. రేషన్ పంపిణీలో ప్రజల నుండి ఎటువంటి సమస్యలు తలెత్తిన డీలర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## భక్తులకు మౌలిక వసతులు కల్పించాలి

### మంత్రిని కోరిన అయ్యప్పస్వామి భక్తులు



రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : రాయచోటి మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న శివాలయం నందు భక్తుల సౌకర్యార్థం అదనపు గది, మరుగుదొడ్లు మంచినీటి బోరు నిర్మించాలని సోమవారం అయ్యప్ప స్వామి భక్తులు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి భక్తుల సౌకర్యార్థం శివాలయం నందు అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు దీంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## టిడిపి నాయకులు గంగిరెడ్డిని పరామర్శించిన మంత్రి



రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్: రాయచోటి మండలం మాధవరం గ్రామం చెంచురెడ్డిగారిపల్లెకు చెందిన గరుగు గంగిరెడ్డి అనారోగ్యానికి గురి కావడంతో సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి గంగిరెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి గంగిరెడ్డి మెరుగైన వైద్యం పొంది అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని ఆయనకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ అడ్డగోలు ఒప్పందాలతో ప్రజలకు భారం

### టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికారప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన పాపాలు ఏపీకి శాపాలుగా మారాయని, ఆయన అడ్డగోలు ఒప్పందాలతోనే రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడుతోందని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ తన మీడియా ద్వారా పదేపదే సీఎం చంద్రబాబు నాయుడు విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నాడని ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు.ఆయన చేస్తున్న విమర్శలు నంగనాచి చీర కడితే నడిరోడ్డుపైకి వచ్చి ఊడిపోయి నలు గురు చూశారన్న చందంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు.వైకాపా పాలనలో పక్క రాష్ట్రంలో ఒక్క యూనిట్ 1.90 రూపాయలకే దొరుకుతుంటే ఆదానీ గ్రూపుతో ఒక్కో యూనిట్ రూ.2.49కి చొప్పున 25 సంవత్సరాలకు ఒప్పందం చేసుకోవడం ద్వారా రాష్ట్ర ప్రజలపై పెనుభారం వేశారన్నారు. అప్పట్లో రూ.1750 కోట్లతో చేసుకున్న ఆ ఒప్పందంతో ప్రస్తుతం 1.50 లక్షల కోట్ల భారం ఏపీ ప్రజలపై పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి సీఎం చంద్రబాబు నాయుడు పై అసత్యాలను గోబెల్స్ ప్రచారం నిర్వహిస్తున్నారని విమర్శించారు. నిజానికి సీఎం చంద్రబాబు నాయుడు పాలన అద్భుతంగా ఉందని ప్రజా రాజధాని అమరావతి,ఆంధ్రుల జీవనాడి పోలవరం నిర్మాణ పనులు వేగవంతం చేస్తూ రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసు కొస్తున్నారని కొని యాడారు. ఇప్పటికైనా మాజీసీఎం జగన్,వైసిపి నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

## మిట్స్ ఏఐ,ఎంఎల్ విభాగంతో మెన్మోజి టెక్నాలజీస్ అవగాహన ఒప్పందం



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగము వారు తిరుచ్చిలోని మెన్మోజి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారితో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ పేర్కొన్నారు.మెన్మోజి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు డాక్టర్ సురేష్ కన్నయన్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ అవగహన ఒప్పందంపై సంతకాలు చేసినారు. ఈ ఒప్పందము ద్వారా విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, అకడమిక్ ప్రాజెక్ట్‌లు,ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ మరియు ప్లేస్‌మెంట్ ఆఫర్‌లలో అవకాశాలను అందించడం,విద్యా వృత్తిపర మైన వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ ఒప్పందం ఉందన్నారు. ఇందులో భాగంగా డాక్టర్ సురేష్ కన్నయన్ జనరేటివ్ ఏఐ టూల్స్ మరియు అప్లికేషన్ డెవలప్‌మెంట్‌పై హ్యాండ్-ఆన్ సెషన్‌ను నిర్వహించారు. ప్రాక్టికల్ నాలెడ్జ్ ఇంటరాక్టివ్ లెర్నింగ్‌తో విద్యార్థులకు తెలియజేశారు.డీప్ లెర్నింగ్‌లో అభివృద్ధి చెందుతున్న ట్రెండ్‌లు చాట్‌జిపిటి వినూత్న అనువర్తనాలను విద్యార్థులకు వివరించారు. అకడమియా పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడం, ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్‌లో విద్యార్థులకు అత్యాధునిక పరిజ్ఞానం నైపుణ్యాలను సమకూర్చడం కోసం ఈ ఎమ్ఓయు మరో మైలు రాయిని సూచిస్తుందన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ పద్మ,కో-ఆర్డినేటర్ షాయీజ్ పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రత కోసం పోస్టర్ తీసుకురావడం అభినందనీయం

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: విద్యార్థుల భద్రత,అవగాహన కోసం పేరెంట్స్ అసోసియేషన్,పోస్టర్ తీసుకు రావడం అభినందనీయమని రాష్ట్ర రవాణా,యువజన,క్రీడ శాఖ మంత్రి మడిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.సోమవారం ఆయన స్వగ్రామంలో కడప కేంద్రీయ విద్యాలయ పాఠశాల విద్యార్థుల తల్లితండ్రుల సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప కేంద్రీయ విద్యాలయ పాఠశాల విద్యార్థి తల్లితండ్రుల సంఘం నాయకులు విద్యార్థుల కోసం రూపొందించిన ట్రాఫిక్ నియమ నిబంధనలు రూపొందించడం అభినందనీయమని,విద్యార్థుల భద్రతపై అవగాహన పెంపొందించు కోవడం కోసం పోస్టర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భద్రత కోసం,వారి సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు తీసుకురా డం జరుగుతుందని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాముల కావాలని కోరారు. అనంతరం కేంద్రీయ విద్యాలయం కోసం మరో రెండు అదనపు బస్సులు సమకూర్చాలని కోరడంతో సానుకూలంగా స్పందించిన ఆయన ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.దీనిపై మంత్రి సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కడప కేంద్రీయ విద్యాలయ పాఠశాల విద్యార్థి తల్లి తండ్రిల సంఘం ట్రెజరర్ ఎల్ జితేంద్ర, కన్వీనర్ చంద్రగిరి నారాయణ,కో కన్వీనర్లు వస్త్రాల నర్సింహులు, చింతలపల్లి జయ,విశ్వనాథ,సురేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లును ప్రారంభించిన మంత్రి




రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాయచోటి మండలం మూల పల్లెలో 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలవలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. సిసి రోడ్ల నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు నాణ్యతతో చేపట్టాలని ఎక్కడైనా నాణ్యత లోపం కనిపించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం మంత్రి కసినేనీ విశ్వనాధ ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లారు.

## స్కౌట్ తో క్రమశిక్షణ, సేవాభావం పెంపొందుతుంది

### జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరిలో క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక సేవ పెంపొందడానికి స్కౌట్ శిక్షణ తోడ్పడుతుందని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం అన్నారు. రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని అర్చన కళాశాలలో సోమవారం నుండి స్కౌట్ మాస్టర్ లకు, గైడ్ కెప్టెన్లకు బేసిక్ తో పాటు అడ్వాన్స్ నందు ఏడు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమం ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ మాస్టర్లు, కెప్టెన్లు అందరూ సేవాభావం కలిగి క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, అన్ఎయిడెడ్ పాఠశాలలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేందుకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులలో నైతిక విలువలు, మానవతా విలువలు పెంపొంద డానికి స్కౌట్ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తల్లిదండ్రులు, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమా జం పట్ల బాధ్యతగా వ్యవహరించడానికి స్కౌట్స్ శిక్షణ తోడ్పడుతుం దన్నారు. అన్నమయ్య జిల్లాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ బలోపేతం కావడానికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్య దర్శి మడితాటి నరసింహారెడ్డి, ట్రెజరర్ ఓబుల్ రెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర, జిల్లాలోని స్కౌట్ మాస్టర్లు, గైడ్కెప్టెన్లు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణ రోడ్లకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

సురేందర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి లతో కలిసి గంగమ్మ దేవాలయం నుండి రైతు భరోసా కేంద్రం వరకు సిసి రోడ్డుకు టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు. అనంతరం గడికోట లోని రాచపల్లి లో సిమెంట్ రోడ్డుకు టెంకాయ కొట్టి భూమి పూజ పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాలు ఇప్పుడిప్పుడే సిసి రోడ్లతో కళకళలాడుతున్నాయన్నారు .కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాలలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజల నుండి వచ్చిన అనేక వెనుతులను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి అప్పటికప్పుడే వాటి పరిష్కారానికి కృషి చేశారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి నాయకులు భాస్కర్ రాజు నేటి రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## అంబళం పూజతో పరవశించిన అయ్యప్పమాలదారులు



మదనపల్లె, మేజర్న్యూస్ : పట్టణంలోని పొన్నీటిపాలెం రోడ్డు, సత్సంగ్ ఆశ్రమం సమీపంలోగల మణికంఠనగర్ వద్ద మహేష్ స్వామి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి అంబలం పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాత్రి 7 గంటలకు అంబళం పూజను గురుస్వాములు భక్తిశ్రద్ధలతో ప్రారంభించక అయ్యప్పస్వామి గీతాలతో అయ్యప్ప మాలదారులు పరవశించారు. అనంతరం అయ్యప్ప మాలదారులు, భక్తులు, ప్రజలకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ స్వామి ఆ అయ్యప్ప స్వామి దీవెనలతో అంబళం పూజను దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందన్నారు. అయ్యప్ప స్వామిపై ఉన్న అపారమైన భక్తితో అంబళం పూజను ఏర్పాటు చేశామన్నారు. అయ్యప్ప కృపాకటాక్షాలు భక్తులు, ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. అంబళం పూజను జయప్రదం చేసిన అయ్యప్ప మాలధారులు, భక్తులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రాజంపేట టౌన్ లోని థంసప్ గోడౌన్ ఎదురుగా ఉన్న శ్రీ చెర్రీస్ స్కూల్ నందు చెర్రీ స్కూల్ కరస్పాండెంట్ వెంకటేశ్వర్ రెడ్డి, ప్రేమలత ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప స్వామి అభిషేకాలు, గణపతి పూజ, పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ఉన్న అయ్యప్ప స్వాములు పాల్గొని తీర్థ. ప్రసాదాలు స్వీకరించారనీ, ఎంతో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మాల ధరించి, ఎంతో నిష్ఠతో స్వామి వారి సన్నిధిలో ఉండడం అదృష్టమని, పడి పూజ కు విచ్చేసినస్వాములకు అయ్యప్పస్వామి కటాక్షం ఉండాలని ఆకాంక్షించారు.

## ప్రజలకు అధికారులు నిస్వార్ధమైన సేవలు అందించాలి

### మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి వెల్లడి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ప్రజలకు అధికారులు నిస్వార్ధమైన సేవలు మాజీ ఎమ్మెల్సీ నరేష్కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మదనపల్లె తహశీల్దార్ భూమి మ్యుటేషనుకు తన వద్ద లక్ష రూపాయలు డిమాండ్ చేసినట్లు మదనపల్లి ఎమ్మెల్యే ఇటీవల పాత్రికేయుల సమావేశంలో తెలిపిన మాట వాస్తవమేనని స్పష్టం చేశారు. పోతబోలు పంచాయతీలో తన కుమార్తె పేరు మీద ఉన్న 30 సెంట్ల వ్యవసాయ భూమి ముటేషన్ చేయడం కోసం దరఖాస్తు చేసుకున్నామన్నారు.తన పిఏ రాజేంద్ర తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేయగా తన వద్దకి వీఆర్వో వచ్చి లక్ష రూపాయలు తహసిల్దార్ అడ్వాన్సుగా ఇమ్మందని,మరికొంత మొత్తాన్ని ముటేషన్ అయిన తర్వాత ఇవ్వాలని అడిగారన్నారు.ఈ విషయాన్ని మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా దృష్టికి తీసుకెళ్లడంతో తను విచారణ జరిపించి వాస్తవాలు తెలుసుకుంటానని చెప్పడంతో తాను పైఅధికారులకు ఫిర్యాదు చేయలేదని వివరించారు. తమ సొంత పొలాన్ని ఎటువంటి వివాదాలు లేని తమ సొంత భూమిని ముటేషన్ చేయడానికి లక్షల రూపాయలు డిమాండ్ చేస్తే,ఇక పేదలు ఎలా చెల్లించుకోగలరని ఆవేదన వ్యక్తం చేశారు.త్వరలో తాను అధికారుల అవినీతిపై ఫోరం ఏర్పాటు చేసి పేదలకు న్యాయం చేసేందుకు ఉచితంగా న్యాయ సలహాలు అందిస్తానని స్పష్టం చేశారు.

## పశువులకు నాణ్యమైన వైద్య సేవలు అందించండి : చమర్తి



వీరబల్లి, మేజర్న్యూస్ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు వీరబల్లి గ్రామానికి వచ్చిన టిడిపి జిల్లా అధ్యక్షుడు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చామర్తి జగన్మోహన్ రాజు సోమవారం మండల కేంద్రంలోని పశువైద్యశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వైద్యశాలను చూసి నిర్ధాంత పోయారు అక్కడ ఉన్న సిబ్బం దిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. మండల కేంద్రంలో పశు వైద్యశాల దారుణంగా ఉంటున్నారు వెంటనే ఆయన ఏడికి ఫోన్ ద్వారా పశు వైద్యశాలను నూతనంగా నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. సిబ్బందిని కూడా సక్రమంగా వారి విధులను నిర్వర్తించాలని గత ప్రభుత్వంలోలాగా విధులకు హాజరుకాకుండా నాయకుల మాట విని ఇంట్లోనే ఉండి అధికారులను మభ్యపెట్టుకుంటూ ఉండరాదు అన్నారు ఉద్యోగులు అలసత్వం వీడి నిక్కచ్చిగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు భాను గోపాల్రాజు, టిడిపి నాయకులు చిన్న రెడ్డప్పరెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రాజు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పాలిటెక్ ఫెస్ట్‌ను విజయవంతం చేయండి

### ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు



కలికిరి మేజర్ న్యూస్ : పాలిటెక్ ఫెస్ట్ 2024 కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ జి గణేష్ కుమార్ ఉత్తర్వుల మేరకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కలికిరి నందు డిసెంబర్ 5, 6 తేదీలలో రీజనల్ పాలిటెక్ ఫెస్ట్ 2024 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థుల్లో సృజనా త్మకతను వెలికి తీసి, నూతన ఆవిష్కరణలు చేసే విధంగా నైపుణ్యత పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన అన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్కుమార్రెడ్డి విచ్చేసి కార్య క్రమాన్ని ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 20 పాలిటెక్నిక్ కళాశాల నుంచి (ప్రభుత్వ ప్రైవేటు) 334 మంది విద్యార్థులు హాజరవుతారని, కలికిరిలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుంచి 9 10వ తరగతి విద్యార్థులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కలికిరి నందు జరుగు రీజనల్ పాలిటెక్ ఫెస్ట్ 2024 హాజరై విజయవంతం చేయవలసినదిగా ఆయన కోరారు.

## సభ్యత్వ నమోదులో వేగం పెంచండి



కేవి పల్లి మేజర్న్యూస్ అన్న మయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం వేగం పెంచాలని నియోజ వర్గ టిడిపి శ్రేణులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, అభిమానులకు తెలు గుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్కుమార్రెడ్డి మరో సారి పిలుపు నిచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా ఆపదలో ఉన్న కార్య కర్తలు, కుటుంబ సభ్యులకు అండగా నిలిచి ఆపన్న హస్తం అందించి ఆదుకుంటుందని 100 రూపాయలు సభ్యత్వం చెల్లించి, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు సభ్యులుగా చేరాలని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యక్రమం తెలుగు రాష్ట్రాల్లో రికార్డ్ స్థాయిలో రోజురోజుకూ నమోదుగా 60 లక్షల పైగా శరవేగంగా కొనసాగుతుందని అయన అన్నారు. పీలేరు 9862, వాల్మీకిపురం 7897, కలకడ 7683, కలి కిరి 6357, గుఱ్ఱం కొండ 4595, కె.వి.పల్లి 4230 40 వేలకు పైగా నియోజకవర్గంలో సభ్యత్వం నమోదు అయ్యాయని లక్ష్యం మేరకు 70వేలకు మించి నమోదు కావాలని శ్రేణులకు సూచించారు. వాట్సాప్, టెలిగ్రామ్, వెబ్సైట్లలో కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా వంద రూపాయలతో బీమా చేసుకోని ఐదు లక్షలు ప్రమాద బీమా పొందవచ్చునని తెలియజేశారు.

# చదిపిరాళ్ల గొల్లపల్లి గ్రామాలలో పంట పొలాలను పరిశీలించిన కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి





కమలాపురం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చదిపిరాళ్ల గొల్లపల్లి గ్రామాలలో పంట పొలాలను కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డితో కలిసి పరిశీలించిన కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ప్రస్తుతం కురుస్తున్న వర్షాల ప్రభావం పంటలపై ఎలావుందనే విషయమై జిల్లా వ్యవసాయ ఉద్యాన అధికారులతో కలిసి వరి, శనగ పంటలను మినుము పంటను పరిశీలించి మండలంలో పశుసంపద వివరాలను అడిగి తెలుసుకున్నరు రైతులు ఏర్పాటు చేసుకున్న గొర్రెలు, మేకలు, కోళ్ళ షెడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ మన జిల్లాలో రెండు సెంటీమీటర్ల కన్నా తక్కువ అయింది ఈ వర్షాలు పంటలకు ఎలాంటి నష్టం జరగకుండా కురుస్తున్నాయన్నారు, రెండు మూడు రోజుల్లో మంచి వర్షాలు వస్తాయి అని ఆశిస్తున్నామన్నారు, కొన్ని ప్రాంతాల్లోనే అత్యధిక వర్షం ప్రభావం వలన పంటలకు నష్టం జరిగి ఉందని వరి పంట నేలకు ఒరిగిందని ఇలా చాలా తక్కువ స్థాయిలో జరిగాయన్నారు, అనంతరం అక్కడ ఉన్న రైతులు మినుము పంటకు వైరస్ తెగులు వచ్చిందని తెలపడంతో వ్యవసాయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు, అనంతరం కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్ రెడ్డి మాట్లాడుతూ చదిపిరాళ్ల సమీపంలో పంటలను పరిశీలించేందుకు కలెక్టర్ రావడం సంతోషకరం ఉన్నారు, ప్రస్తుతం కమలాపురం నియోజకవర్గంలో వర్షాభావ పరిస్థితి ఏర్పడిందన్నారు, పొలాలలో గ్రౌండ్ లెవెల్‌లో తేమ శాతం తక్కువగా ఉందని అనుకున్న స్థాయిలో వర్షాలు పడడం లేదని అనుకున్న స్థాయిలో వర్షాలు పడి ఉంటే పంట ఇంకా ఎక్కువ దిగుబడి వచ్చేదని తెలిపారు, పంట నష్టం జరిగితే అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసేందుకు అధికారలు సిద్ధంగా ఉన్నారన్నారు, కానీ దేవుడు కరుణించి కొద్దిగా వాన ఈ ప్రాంతంలో వచ్చి ఉంటే రైతులకు ఎంతగానో మేలు జరిగేదని తెలిపారు, ఈ పరిస్థితులలో రైతులు గడ్డన పడటం చాలా కష్టంగా ఉంటుందని ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయాలన్నారు, వర్షాభావ పరిస్థితులను మినుము పంటకు తెగులు ఎక్కువగా ఉన్నాయని తెగులు నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్, స్థానిక తహశీల్దార్ శివరామిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ అధికారులు. ఏ డి ఏ నరసింహారెడ్డి ఎంపీడీవో జ్యోతి మండల వ్యవసాయ అధికారి సరస్వతి హౌసింగ్ ఏఈ ప్రతాప్ రెడ్డి రైతులు రెడ్డి వాసుదేవ రెడ్డి ప్రభాకర్ రెడ్డి శివ శంకర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సుబ్బారెడ్డి శంకర్ యాదవ్ ప్రతాప్ రెడ్డి నిత్యానంద రెడ్డి వ్యవసాయ సిబ్బంది దస్తగిరి మమత తదితరులు పాల్గొన్నారు.

# అమాయక ప్రజలు జీవితాలతో ఆడుకుంటున్న బిపిఎం ప్రసాదరావును అరెస్ట్ చేయాలి



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం మండలం తాళ్ల ప్రొద్దుటూరు సబ్ పోస్ట్ ఆఫీస్ బుకపట్నం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న బుక్కపట్నం ప్రసాదరావు సామాన్య ప్రజలకు దొంగ మాటలు నమ్మబలికి, సామాన్య ప్రజల ను మోసం చేసి కొంత మొత్తం నగదును తీసుకొని ,దీన్నే బాల జీవ, రవి అనేటువంటి వ్యక్తుల యొక్క స్థిరాస్తులను డబ్బులను తీసుకొని. సమయానికి చెల్లిం చకపోగా వాయిదాల మీద వాయిదాలు వేస్తూ ఆర్థికంగా ఇబ్బందులు గురి చేస్తున్నట్లు దీన్నే బాలజీవ, యనమ చింతల రవి పేర్కొన్నారు. ఈ పరిస్థితుల నుండి తమకు ఆర్థికమైనటువంటి ఇబ్బందుల వల్ల తమ జీవితాలు అతలాకుతలమయ్యాయని వాపోయారు. తాము తాళ్ల పొద్దుటూరు పోలీస్ స్టేషన్ నందు బుక్కపట్నం ప్రసాదరావు పై ఫిర్యాదు చేసినప్పటికీ నవంబర్ పదో తారీకు కడతానని పోలీసుల యొక్క సూచనలను బేఖాతరు చేసి ఇంతవరకు చెల్లించలేదని, సామాన్యప్రజల మైన మాయొక్క జీవితాలతో చెలగాటమాడుతున్న బుక్కపట్నం ప్రసాదరావును సస్పెండ్ చేసి వెంటనే విధుల నుంచి తొలగించాలని కోరుతున్నామని తెలియ జేశారు. దీనిపై తాము పోస్టల్ ఇన్స్పెక్టర్, పోస్టల్ సూపరింటెండెంట్‌ను కలిసి వెంటనే ఫిర్యాదు పత్రం అందజేస్తామని తెలియజేశారు.

# బిషప్ తండ్రీ రైట్ రెవరెండ్ డాక్టర్ టీ జార్జ్ కొర్నేలియస్‌కు ఘన స్వాగతం



కలసపాడు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కడప జిల్లా మండల కేంద్రమైన కలసపాడు నందు వెలసిన పరి పేతురు, పరి పౌలు,పరిశుద్ధ సీఎస్ఐ (ఎస్‌పిజి) చర్చ్137వ వార్షికోత్సవం సందర్భంగా నంద్యాల బిషప్ తండ్రీ గార్రైన రైట్ రెవరెండ్ డాక్టర్ టీ జార్జ్ కోర్నెలియస్ కలసపాడు సమీపం నుండి పుర వీధుల్లో ఊరేగుతూ భజనలు మేళ తాళాలతో ఎంతో అనందోత్సవములతో పాటూ చెక్కభజన గురువుల ఆద్వర్యంలో భజన బృందం ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా బ్యాండ్ మేళం డప్పు వాయిద్యాల నడుమ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యస్‌పిజీ గురువులు చర్చ్ కమిటి పెద్దలు క్రైస్తవ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే విధంగా బిషప్‌ను ఆహ్వానించారు. దక్షణ భారత దేశ సంఘం,నంద్యాల అధ్యక్ష ఖండం పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు యస్.పీ.జీ. సీ.ఎస్.ఐ.దేవాలయం డీనరీచైర్మెన్ ఏం ఎఫ్ ఎస్ ఆనంద్ కుమార్, డినరీ సెక్రటరీ బేబీ సరోజా పాస్ట్రేట్ కమిటి సభ్యులు మేళ తాళాలతో బ్యాండ్‌మేళంతో బిషప్ తండ్రీని గౌరవ అతిదులందరికి ఘన స్వాగతం పలికారు.

# వసతి గృహాల విద్యార్థుల సౌకర్యాల కల్పనకు ప్రత్యేక చర్యలు

## వైవియూ వీసీ అధికారులు వార్డెన్లతో సమీక్ష



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని అనుబంధ వసతి గృహాల విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సమకూరేలా నిర్ణయాలు తీసుకున్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె కృష్ణారెడ్డి కుల సచివులు ఆచార్య పి పద్మ, వసతి గృహాల చీఫ్ వార్డెన్, వై వి యు పీజీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి, వార్డన్ల తో సోమవారం రెక్టార్ ఛాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి వీసీ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా వీసీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలకు ప్రత్యేక మెస్ ఏర్పాటు , సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు వేడి నీరు అందించే ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవసరమై నంతమంది సిబ్బంది ని ఏర్పాటు చేసి బాధ్యతలు ఇవ్వనున్నా మన్నారు. ఆహార పదార్థాల తయారీ సమయంలో గ్లౌజ్ లు, తలకు క్యాప్లు ఇవ్వనున్నామ న్నారు. ఆహార పదార్థాల తయారీకి మిషన్లను కొనుగోలు చేసి వినియో గించనున్నామని తెలిపారు. అలాగే క్యాంపస్ సీసీ కెమెరాలు పనిచే యని చోట వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. వసతి గృహంలో ఇన్వర్టర్లు అవసరమైన చోట ఏర్పాటు చేయాలని తెలిపారు. స్టీమ్ కుకింగ్ కోసం అవసరమైన చర్యలు తీసుకొని ఉన్నామన్నారు. వార్డెన్లు క్రమం తప్పక వసతిగృహాలను తనిఖీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు

# వరి పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



చెన్నూరు మేజర్ న్యూస్ : చెన్నూరు మండలంలోని చిన్న మాచుపల్లి ఉప్పరపల్లి గ్రామాలలో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటలను సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి ఐతే నాగేశ్వరరావు పరిశీలించారు. అలాగే కోసి అరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు రంగు మారిన ధాన్యాన్ని కొనడానికి మిల్లర్లు రావడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ద్వారా వడ్ల కొనుగోలుకు సిఫారసు చేస్తామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.శ్రీదేవి, గ్రామ వ్యవసాయ సహాయకులు కమలి, సునీల్, రైతులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని హెచ్ఐవి,ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందులలోని నాలుగు రోడ్ల సర్కిల్లో అన్న క్యాంటీన్ దగ్గర నిర్వహించడం జరిగింది హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో క్లస్టర్ ప్రాజెక్టు మేనేజర్ వల్లి మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖవ్యాధులు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ ఏక్ట్ 2017, మందులు, ఏపిఎస్ ఏసిఎస్‌అప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ హెచ్.ఐ.వి సోకిన వ్యక్తులను వివక్షకు గురిచేయరాదని తెలియజేసారు, అదేవిధంగా యువతకు హెచ్.ఐ.వి గురించి అవగాహన లేక పోవడం సామాజిక మాధ్యమాలు, చెడు సహవాసాల కారణంగా హెచ్.ఐ.వికి గురి అవుతారని హెచ్.ఐ.వి. ఎయిడ్స్ గురించి తెలియజేస్తూ హెచ్.ఐ.వి. కేవలం 4 రకాలుగా సంక్రమిస్తుంది. సురక్షతంకానీ లైంగిక సంబంధాల ద్వారా, కలుషిత సూదులు సిరంజీల ద్వారా, కలుషిత రక్త మార్పిడి ద్వారా, హెచ్.ఐ.వి. సోకిన తల్లి నుండి బిడ్డకు వస్తుందని చెప్పారు. అలాగే హెచ్.ఐ.వి. వచ్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రతలు మరియు, హెచ్.ఐ.వి. ఉన్న గర్భిణీ స్త్రీల నుండి పుట్టబోయే బిడ్డలకు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించటం జరిగింది.

## కాలేయ వ్యాధిగ్రస్తుడైన చిన్నారికి దాతల చేయూత 30వేల ఆర్థిక సాయం



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గంలోని, సింహాద్రిపురం మండలం పైడిపాలెం గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీ కూలి పనులు చేసుకునే నిరుపేద. రఫీ దంపతులకు 10 నెలల కిందట మహమ్మద్ రియాజ్ అనే బాలుడు పుట్టుకతోనే కాలేయ వ్యాధితో జన్మించాడు. చిన్నవయసులోనే వ్యాధిని గుర్తించిన వైద్యులు కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించి, అధునాతన వైద్యం అందిస్తే బాలుడు బ్రతికే అవకాశం ఉందని చెప్పడంతో, రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలైన రఫీ కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. ఈవిషయాన్ని మీడియా ద్వారా గుర్తించిన పట్టణానికి చెందిన ప్రముఖ సంఘసేవకుడు అమ్మసేవాసమితి అధ్యక్షుడు పూలరమేష్ బాబు వెంటనే స్పందించి, తన మిత్రబృందం ద్వారా తలా కొంత విరాళాలు సేకరించి, అవసరమైన వైద్య ఖర్చుల కొరకు 30వేలరూపాయలు సమీకరించారు. పులివెందుల పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల హెచ్పీ గ్యాస్ సమీపంలో గల ఉన్న ఆర్వి న్యూట్రిషన్ హెల్త్ సెంటర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో దాతలు మహమ్మద్ రఫీ కుటుంబ సభ్యులకు 30 వేల రూపాయల ఆర్థికసహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ సేవాసమితి అధ్యక్ష కార్యదర్శులు పూల రమేష్ బాబు, సాగర్ బాబు ,ఆర్ వి న్యూట్రిషన్ హెల్త్ సెంటర్ నిర్వాహకులు పెద్ద వీరయ్య, దాతలు అల్లిపీరా , మల్లికార్జునరెడ్డి, నారాయణస్వామి, బాబా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామంలో వి. నాగ మల్లారెడ్డి గురు స్వామి ఆధ్వర్యంలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఐదవ గ్రామోత్సవం మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు నడుమ అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి కృప పాతులయ్యారు ఉదయం 6 గంటలకు శ్రీ లక్ష్మి గణపతి పూజ 7 గంటలకు నవగ్రహాల పూజ 9:30కు శ్రీ ధర్మశాస్య సాయప్ప స్వామికి అభిషేకం అనంతరం కలిసి పూజ జరుగును 12 కు అన్న ప్రసాదం కార్యక్రమం 2. గంటలకు అయ్యప్ప గ్రామోత్సవం ఊరేగింపు మొదటి సారి మాల వేసిన కన్య స్వాములు కలిశాలు ఎత్తుకుని స్వామియే శరణం అంటూ శరణు ఘోష చేసుకుంటూ గ్రామం అంతా తిరిగారు చిన్నారులు ఆడ స్వాములు దీపాలు చేతుల్లో పట్టుకొని గ్రామం అంతా భక్తి గీతాలు నాగేంద్ర వారిచే మంగళ వాయిద్యాలు విజయవాడ కిట్టు ఈవెంట్ కోలాట బృందం కదిరి నాణ్యాలు నర్తన బృందం వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీరపు లక్ష్మీపతిని శాలువాతో సన్మానించడం జరిగింది. అలాగే వెల్లటూరు గ్రామ ప్రజలు, చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చి అయ్యప్ప స్వామిని దర్శించుకుకోవడం జరిగింది. గ్రామంలోని గురు స్వాములు అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగం దుష్పరిణామాలపై అవగాహన సమావేశం



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : మాదకద్రవ్యాల వాడకం వలన ఆరోగ్యం పాడవడమే కాకుండా, కుటుంబాలు విచ్ఛిన్న భిన్నమవుతాయని పేర్కొన్నారు, ప్రొబిషన్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ వి,చంద్రశేఖర్ రెడ్డి సోమవారం స్థానిక కెయస్‌ఆర్‌ఎం ఇంజనీరింగ్ కాలేజీలో కాలేజ్ మేనేజ్మెంట్ డైరెక్టర్, డాక్టర్ కందుల చంద్రఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రోహిబీషన్, ఎక్సైజ్ అధికారులు బీటెక్ ఫస్ట్ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మాదక ద్రవ్యాలు వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలు, వాటి వినియోగం వల్ల లీగల్ కన్సీక్వెన్స్, శిక్షలు అమలు గురించి అవగాహణ కల్పించారు. అనంతరం ప్రొవిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజ్, మాట్లాడుతూ ఎన్‌డిపిఎస్ యాక్ట్, మెంటలీ ఇన్-బ్యాలెన్స్ కండిషన్స్ మర్జ్వాన,కొకైన్, హెరాయిన్,లాంటి డ్రగ్స్, వాటి వినియోగం వలన జీవితాలు సర్వనాశనం అయ్యేదే కాకుండా కుటుంబాలు రోడ్డు పాలయ్యే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు,దేశ విదేశాలు అయినా మయన్మార్ థాయిలాండ్, వంటి దేశాల పరిస్థితులు,వాటి చట్టాలు, డ్రగ్స్ నిరోధక వ్యవస్థ, ఎలాంటి చర్యలు తీసుకుంటామని వివరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొవిషన్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఎస్. రవి కుమార్, ప్రొబిషన్ ఎక్సైజ్ సీఐ కృష్ణ కుమార్ , కె ఎస్ ఆర్ ఎమ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ.ఎన్.ప్రసాద్ ,కాలేజ్ పీడీ వంశీ, డాక్టర్ నరేష్, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ లక్ష్మయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి అంత్యక్రియలు



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని చింతలపల్లె గ్రామానికి చెందిన మంగమ్మ (72) వివేకానంద సేవాశ్రమంలో ఉండేది. అనారోగ్యం కారణంగా సోమవారం మరణించడంతో వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి తమ సంస్థ ప్రతినిధులతో సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాణ్యం హుస్సేన్, సుంకె వెంకటేశ్వర్లు, చిన్ని సునీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

### అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు

కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : జిల్లాలో ప్రజలు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు ఎస్.పి(అడ్మిన్) . ప్రకాష్ బాబు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీవిద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో అదనపు ఎస్.పి(అడ్మిన్) ప్రకాష్ బాబు ఫిర్యాదు దారులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'ఫి ర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)



మృతి చెందారు. మిగిలిన వారిని 108 ద్వారా పోరుమామిళ్ల ఆసుపత్రికి తరలించారు. ఆటో డ్రైవర్ కంచి వెంకటయ్య, చిన్నమ్మకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం పొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరో ఇద్దరు పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. జరిగిన ఘటనపై ఆర్ వి టి ప్రైవేటు బస్సు డ్రైవర్ పైన కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

## ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : కడప నగరంలో సోమవారం కమిషనర్ మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో చిరు వ్యాపారస్తులు, పూలు అమ్మే వ్యాపారస్తులకు ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎడ్యుకేషన్, ఎన్ఫోర్స్మెంట్ టీం వారి ద్వారా, జిల్లా పరిషత్, పాత బస్టాండ్, మరియు నగరంలోని వివిధ ప్రాంతాలలో ప్లాస్టిక్ వాడకానికి సంబంధించిన నిబంధనలను వివరించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే హానికర ప్రభావాలను తెలియజేస్తూ, ఇకపై ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించినట్లయితే తగిన జరిమానాలు విధించబడతాయని మరియు క్రమశిక్షణా చర్యలు తీసుకోబడతాయని కమిషనర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎడ్యుకేషన్ టీం, వ్యాపారస్తులకు పర్యావరణ హితమైన పద్ధతులను పాటించాలనే సూచనలు అందజేశారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి నగర శుభ్రతను, పర్యావరణ పరిరక్షణను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కమిషనర్ కోరారు.

## చంద్రబాబూ రాయలసీమ అభివృద్ధిపై దృష్టి సారించండి

### మాజీ పిసిసి అధ్యక్షులు డా.. సాకె శైలజానాథ్, సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అఫ్జల్ ఖాన్




కడప సిటి మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమరావతికి మాత్రమే ప్రాధాన్యం ఇస్తూ రాయల సీమను పూర్తిగా విస్మరిస్తోందని మాజీ పిసిసి అధ్యక్షుడు సాకే శైలజానాథ్, కాంగ్రెస్ పార్టీ సిటి ప్రెసిడెంట్ టి కె అఫ్జల్ ఖాన్ అన్నారు సోమవారం నగరంలోని ఆపార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజధానిని అమరావతిగా ముద్ర పెట్టే విధానం ఏకపక్ష నిర్ణయాన్ని విరమించాలని హితవు పలికారు శ్రీభాగ్ ఒప్పందం ప్రకారం హైకోర్టును కర్నూలుకు తరలించాలని కోరారు. కేవలం బెంచ్తో సరిపెట్టకూడదని," అని అన్నారు. అలాగే, పులివెందుల మెడికల్ కాలేజీలో వెంటనే అడ్మిషన్లు ప్రారంభించాలని ఇది కడప, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని వారు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం రాయలసీమలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రాంతానికి కేటాయించిన కప్పర్తి ఎం ఎస్ ఎం ఈ కేంద్రాన్ని అమరావతికి తరలించకుండా ఆపాలని డిమాండ్ చేశారు ఏపి జీబి ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించే ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కోరారు రాయలసీమ లో ఏర్పాటు చేసిన సంస్థలను అమరావతికి తరలించకూడదని హితవు పలికారు రాయలసీమ జిల్లాల్లో మరిన్ని పారిశ్రామిక సంస్థలను నెలకొల్పాలని సూచించారు. అభివృద్ధి ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ, రాయలసీమ ప్రాంతంలో సాగు ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, విద్యా సంస్థలను అభివృద్ధి చేయాలని, కడప-బెంగళూరు రైల్వే ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని, రాయలసీమ ప్రాంత ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ సమావే శంలో కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య, పులివెందుల అసెంబ్లీ కోఆర్డినేటర్ ధ్రువ కుమార్ రెడ్డి, శిలం గంగయ్య, పులివెందుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి, నాగరత్న గౌడ్ పాల్గొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





రాయచోటి /లక్కిరెడ్డిపల్లె,మేజర్ న్యూస్ : గత ప్రభుత్వంలో జరిగిన భూ ఆక్రమణలపై రాబోయే రెండు మూడు సంవత్సరాలలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో రాబోయే రెండు మూడు సంవత్సరాలలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పాలకుల అన్యాయం అక్రమాల వల్ల పేద ప్రజలు ఎంతో నష్టపోయారని వారందరికీ త్వరలో న్యాయం చేయడం జరుగుతుంద న్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని నియోజకవర్గాలలో ఆయా ఎమ్మెల్యేలు ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా రాష్ట్రాన్ని పట్టి పిలుస్తున్న సమస్య గత 5 సంవత్సరాలలో పాలకులు చేసిన దౌర్భాగ్యమైన పనులకు లక్షలాది మంది రైతులు భూములు కోల్పోయారన్నారు. ముఖ్యంగా అన్నమయ్య జిల్లా పరిధిలోని మదనపల్లెలో జరిగిన సంఘటన ఇప్పటికీ మన కళ్ళ ముందు కనబడుతుందన్నారు. ఇందులో వేరాది ఎకరాల భూమి ఫ్రీ హోల్డ్ చేసి తమ అనుచరులకు తమ కుటుంబ సభ్యులకు పార్టీ సభ్యులకు కట్టబెట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎవరైతే నిజమైన రైతులు నష్టపోయారో అలాంటి వారందరికీ న్యాయం చేసేందుకు రెవెన్యూ అంశాలు పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రజా దర్బార్ ముఖ్య ఉద్దేశం గత ప్రభుత్వంలో అన్నదమ్ములకు సంబంధించిన భూములు మూడో వ్యక్తి పైన రాయించుకోవడం జరిగిందని అలాంటి సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందన్నారు. అప్పట్లో ప్రభుత్వ అధికారులను బెదిరించి ప్రభుత్వ భూమి, పోరంబోకు భూమి, పిఓటి భూమి ఏ ఇతర భూములను కూడా వదలకుండా గతంలో వారు ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. నేడు ఏ గ్రామానికి వెళ్లిన భూ సమస్యలపై ప్రజల గోడు వినలేకపోతున్నానన్నారు. భూములు కోల్పోయి కోర్టులకు వెళ్లనా న్యాయం జరగని వారికి ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా న్యాయం చేయడం జరుగు తుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో ప్రతిరోజు ప్రజల నుంచి విన్నపాల స్వీకరించడం జరుగుతుందని ఇందులో 90 శాతం రెవెన్యూ సమస్యలు వస్తున్నాయన్నారు. ఏ నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాంటి భూ సమస్యలు రాలేదని కేవలం గత ముఖ్యమంత్రి పాలనలోనే భూ సమస్యలు అధికంగా వచ్చాయన్నారు. ఇవన్నీ ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా పరిష్కరించి భూ బాధితులకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మదన్మోహన్, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐకమత్యంతో సాగునీటి సంఘాలు దక్కించుకుందాం

## టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి



తంబళ్లపల్లె , మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం లో తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి సూచనలతో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఐకమత్యంతో సాగునీటి సంఘాలను దక్కించుకుందామని మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన టిడిపి కార్యవర్గ సమావేశంలో సాగునీటి సంఘాలపై మండలంలోని నాయకులు, కార్యకర్తలతో సమన్వయ చర్చలు జరిగాయి. మండలంలోని 11 సాగునీటి సంఘాల పదవులపై సంబంధిత ఆయకట్టు పరిధిలోని నాయకులు కలిసికట్టుగా సమన్వయంతో చర్చించుకుని సాగునీటి సంఘ పదవులు పొందాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. భవిష్యత్తులో మండలంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ జెండా ఆదేశాలే అజెండాగా పనిచేద్దామని సమిష్టి నిర్ణయం తీసుకున్నారు. ఈ సమీక్షలో మండల తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విలువ ఆధారిత ఉత్పత్తులతో ఆర్థికాభివృద్ధి

## కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల



కలికిరి మేజర్న్యూస్ : విలువ ఆధారిత ఉత్పత్తులతో మెరుగైన ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చునని కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల తెలిపారు. సోమవారం నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం నందు 30 మల్టీ గ్రీన్ ఇన్స్టాంట్ పౌడర్ తయారీ కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి నందు ఐదు రోజుల నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో భాగంగా చివరిరోజు 30 రకాల ధాన్యాలతో తయారుచేసిన 30 మల్టీ గ్రైన్ ఇన్స్టంట్ పౌడర్ మరియు పపాయ క్యాండీస్ తయారు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇందులో భాగంగా కార్యక్రమంలో పాల్గొన్న కలికిరి గ్రామానికి చెందిన మంజుల అమ్మాజీ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగకరంగా ఉందని ఇక్కడ నేర్పిన కొర్ర రాగి బిస్కెట్స్, మురుకులు మొదలగు పదా ర్థాల తయారీ విధానాన్ని వారి ఇండ్ల దగ్గర చేసి దానిని వ్యాపారంగా మార్చేం దుకు కృషి చేస్తామని తెలిపారు. వాయల్పాడు మండలానికి చెందిన శశిరేఖ మాట్లా డుతూ ఈ 30 మల్టీ గ్రీన్ ఇన్స్టంట్ పౌడర్ని జావగాను, దోస పిండిలో కొద్దిగా కలుపుకొని వాడుకుంటామని మల్టీ గ్రెయిన్ లడ్డు, బజ్జీలు తయారు చేసి చూస్తామని అన్నారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు, మహిళా పారిశ్రా మికవేత్త అలివేలు మంగమ్మ, 40 మంది మహిళలు, కేవికే సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలో శాశ్వత మంచినీటి పథకం

## మండల టిడిపి నాయకుడు శ్రీధర్ రెడ్డి



వీరబల్లి, మేజర్న్యూస్ మండలంలోని వీరబల్లి పంచాయతీలోని గ్రామాల ప్రజలకు శాశ్వత మంచినీటి సమస్యను తీర్చుటకు సోమవారం సంబంధిత అధికారులతో కలసి టిడిపి మండల నాయకుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి మండల కేంద్ర సమీపంలో ఉన్న పుల్లగూర గండి వద్ద ప్రవహిస్తున్న మాండవ్య నది వద్ద పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ఈవోపీఆర్డి రామచంద్రారెడ్డి, ఆర్డబ్ల్యు ఏఈ, గ్రామస్తులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎటు వంటి ఇబ్బంది లేకుండా మాండవ్య నది నుండి మంచినీటి పథకం ఏర్పాటు చేసినట్లయితే వీరబల్లె పంచాయితీలోని గ్రామాలలోని ప్రజలకు శాశ్వత మంచి నీటి సమస్యను పరిష్కరించవచ్చునని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం శాశ్వతంగా మంచినీటి సమస్య తీర్చేందుకు వాటర్ స్కీం చేయబోతున్నామని తెలిపారు. ఈ వాటర్ స్కీం ద్వారా వీరబల్లి గ్రామ పంచాయితీలోని పల్లెలకే కాకుండా అటు వంగిమల్ల, పెద్దివీడు, గుర్రప్పగారిపల్లి, మట్లి పంచాయతీలకు శాశ్వత మంచి నీటి పథకాన్ని రూపొందిస్తున్నామని అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అందుకోసం మంచినీటి పథకానికి సంబంధించిన ప్రణాళికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపాలని ఆయన అధికారులకు సూచించారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎన్ఆర్ఎల్ఎం కీలకం

## నేషనల్ రిసోర్స్ పర్సన్ నీలెందు ముఖర్జీ




తంబళ్లపల్లె, మేజర్న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళ లక్ష్యాధికారి కావాలనే లక్ష్యానికి ఎన్ ఆర్ ఎల్ ఎం (నేషనల్ రూరల్ లైవ్ లీవ్ మిషన్) సర్వే కీలకం కానుందని నేషనల్ రిసోర్స్ పర్సన్ నీవెందు ముఖర్జీ పేర్కొన్నారు. సోమవారం ఐకెపి కార్యాలయంలో సెర్ఫ్ ఆధ్వర్యంలో ఆరు మండ లాల ఐకెపి ఏపీఎంలు, సీసీలు, సిఆర్పిలు, ఈసీ మెంబర్లకు శిక్షణ కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్డిఏ. పీడి సత్యనారాయణ మాట్లా డుతూ ఎన్ఆర్ ఎల్ఎం సర్వే పారదర్శకంగా నిర్వహించి భవిష్యత్లో మహిళల ఆర్థిక అభివృద్ధికి సహకరించాలన్నారు. రిసోర్స్ పర్సన్ ముఖర్జీ సర్వేలో కుటుంబం ఆర్థిక పరిస్థితి, ఆస్తుల వివరాలు, ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, చేతి వృత్తులు, ప్రస్తుత జీవనోపాధి తోబాటు పలు అంశాలపై నివేదికలు సిద్ధం చేయాలని సూచిం చారు. ఈ శిక్షణా ద్వారా మహిళా సంఘాలకు అవగాహన కల్పించి వారి ద్వారా డిపిఆర్ తయారుచేసి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. ఈ సర్వే నివే దికలు ప్రభుత్వం దృష్టికి పంపడం జరుగుతుందని భవిష్యత్తులో ప్రతి కుటుం బానికి న్యాయం జరుగుతుంది అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సర్ఫ్ జూని యర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ వీరశేఖర్, ఎన్ఐఎస్ఎం ఫ్యాకల్టీ చిన్నస్వామి, ఏటీఎం గంగాధర్, శ్రీనిధి మేనేజర్ అమరావతి, మండల సమైక్య అధ్యక్షురాలు రామలక్ష్మమ్మ, ఆరు మండలాల ఐకెపి ప్రతినిధులు, ఈసీ మెంబర్లు, సీఆర్పీలు పాల్గొన్నారు.

# పొదుపు సద్వినియోగంలో జిల్లాకు రెండవ స్థానం



తంబళ్లపల్లె, మేజర్న్యూస్ అన్నమయ్య జిల్లాలోని మహిళా సంఘాలు సేకరించుకున్న పొదుపు మొత్తాలు రుణాల రూపంలో సద్వినియోగం చేసుకోవడంలో జిల్లాకు రెండోస్థానం దక్కినట్లు డిఆర్డిఏ పీ.డి సత్యనారాయణ తెలిపారు. సోమవారం అయినా ఐకెపి కార్యాలయాన్ని సందర్శించి రికార్డుల పరిశీలన, సంఘాల పనితీరు, రుణాల పంపిణీ, చెల్లింపులు పై ఆరాతీసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి మహిళ లక్ష్యాధికారి కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా సంఘాలకు విరివిగా వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ రుణాలు బ్యాంకు లింకేజీ, సి.ఏ.ఎఫ్, శ్రీనిధి, ఎస్సీ ఎస్టీలకు ఉన్నతి రూపంలో పంపిణీతో పాటు సంఘాలలోని పొదుపు పూర్తి స్థాయిలో వాడుకోవడానికి సహకరించినట్లు చెప్పారు. గతంలో శ్రీనిధి నిధుల దుర్వినియోగం పై విచారించి సంబంధిత సీసీ ద్వారా బకాయిలు రాబడతామని ఇందుకు సహకరించిన వారిపై చర్యలు తీసు కుంటామని చెప్పారు. పెన్షన్ల పంపిణీలో అందుబాటులో లేని లబ్ధిదారులకు ఇకపై మూడు మాసాలకు ఒకేసారి చెల్లించడం జరుగుతుందని గత నెలలో పెన్షన్ పొందని 700 మందికి ఈనెల పెన్షన్ పంపిణీ చేసినట్లు చెప్పారు.

# ఉద్యానవన పంటలను పరిశీలించిన కలెక్టర్





ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ ఒంటిమిట్ట మండలం సాలాబాద్ గ్రామంలో కడప జిల్లా కలెక్టర్ చెరువూరి. శ్రీధర్ సోమవారం ఉద్యానవన పంటలను పరిశీలించి పండిస్తున్న పంటలపై రైతులతో సంభాషించడం జరిగింది. ముందుగా ఆయన గ్రామంలోని రైతన్నలు సాగు చేస్తున్న పసుపు, సంపెంగ పంటలను పరిశీలించి పంటల యొక్క దిగుబడిపై ఆరా తీశారు. తుఫానుల కారణంగా మండలంలో కురుస్తున్న వర్షాలు అధికం కావడంతో పొలాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు తెలియజేశారు. కురుస్తున్న వర్షాల ప్రభావం పంటలపై ఎలా ప్రభావితం ఉందనే విషయంపై చర్చించాడు. జిల్లాస్థాయి వ్యవసాయ ఉద్యానవన అధికారులతో ఆయన పంటలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన జిల్లా మండల స్థాయి అధికారులతో మాట్లాడుతూ మండల రైతన్నలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ప్రతి ఒక్కరూ తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను రైతన్నలకు తెలియజేయాలని రైతుల నుంచి ఏవైనా ఫిర్యాదులు అందినచో శాఖపరంగా తగు చర్యలు తప్పవన్నారు. అలాగే మండలంలో పాడి పరిశ్రమల గురించి స్వయంగా ఆయన రైతులను అడిగి తెలుసుకొని పాడి పశుసంపదను అభివృద్ధి చేసుకోవాలని అందు నిమిత్తం ప్రభుత్వం అందించే పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని పాడి పశుగణాభివృద్ధి చేసుకొని లబ్ధి పొందాలన్నాడు. ప్రధానంగా గ్రామంలో పండించే పంటల మార్కెటింగ్ గురించి అడిగి తెలుసుకున్నాడు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, మండల వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు ఉన్నారు.

# వివాదాస్పద భూములలో నిజాలు గుర్తించి న్యాయం చేయండి : చమర్తి



వీరబల్లి, మేజర్‌న్యూస్ వీరబల్లి మండలములో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని వాటిని పరిశీలించి న్యాయబద్ధంగా చట్టబద్ధంగా ప్రజలకు న్యాయం చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షుడు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని తాసిల్దారుతో భూ సమస్యలపై మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన పలు గ్రామ పంచాయతీల నుండి వినుతులతో వచ్చిన ప్రజల సమస్యలను తాసిల్దార్ శ్రావణి దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా ఆయన తాసిల్దార్ తో మాట్లాడుతూ ప్రజలకు న్యాయబద్ధంగా చట్టబద్ధంగా న్యాయం చేయాలన్నారు ఎంతోమంది అధికారులు గతంలో ప్రజలను వారి వారి కార్యాలయాలకు తిప్పుకుంటూ పనులు నత్త నడకల చేసేవారు ఉన్నారు టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించుటలో అధికారులు పాత్ర చాలా కీలకం అన్నారు మండలంలోని ప్రజలు ఎక్కువగా భూ సమస్యలతో బాధపడుతున్నాయని వాటిని సమగ్రంగా విచారించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు భాను గోపాలరాజు టిడిపి నాయకులు చిన్న రెడ్డప్ప రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇల్లు కూలిపోయిన వారిని ఆదుకున్న ముక్కా వరలక్ష్మి

రైల్వేకోడూర్, మేజర్‌న్యూస్ మూడు రోజులుగా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పలుచోట్ల అత్యధికంగా వర్షపాతం నమోదవడంతో ఓబులవారిపల్లి మండలం అయ్యలరాజుపల్లి హరిజన వాడ వాడు గ్రామానికి చెందిన దాసరి సుబ్రహ్మణ్యం, గంగయ్య, దాసరి సుబ్బమ్మ, దాసరి లక్ష్మీ నరసమ్మ నివాసాలు పై కప్పు కూలిపోగా మరి కొందరి ఇల్లు వర్షానికి గోడలు నాని ప్రమాదకంగా ఉండడానికి గమనించిన గ్రామ ప్రజలు వెంటనే ముక్కా వరలక్ష్మికి తెలుపగా, స్పందించిన ముక్కా వరలక్ష్మి వెంటనే ఘటన స్థలానికి చేరుకొని వారిని పరామ ర్శించి, వారికి 15,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం మరియు దుప్పట్లు పంపిణీ చేసి, వారికి ఇల్లు మంజూరు చేపించాలని అధికారులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# జాతీయ కీటక జనిత వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి



కాశీనాయన, మేజర్ న్యూస్: కాశీనాయన మండలంలోని సావిశెట్టిపల్లి గ్రామాన్ని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను వైద్యాధికారి డాక్టర్ మనోరమ సందర్శించి గ్రామంలో జ్వరముతో వున్న వ్యాధి గ్రస్తుల అన్ని ఇళ్లకు పోయి వారి ఆరోగ్యపరిస్థితితులను తెలుసుకోవడం జరిగింది, గ్రామములో నలుగురికి వైరల్ ఫీవర్, ఇద్దరికిటైఫాయిడ్ ఉన్నట్లు గుర్తించడం జరిగింది, అనుమానిత కేసులకు, ఎన్ ఎస్ 1,డెంగ్యూ, ఆర్‌డీటీ, మలేరియా, కేసులు పరిష్కారం కోసం పరీక్షలు నిర్వహించడం జరిగింది,అన్ని గృహాల యందు ఆశా మరియూ, ఏ ఎన్ ఎం, యం ఎల్ హెచ్ పి లు,సూపర్ వైజర్స్, చేత లార్వా మరియు పీవర్, రక్తం), సూపర్ వైజర్ల చేత లార్వా మరియూ ఫీవర్ సర్వే చేయించడం జరిగింది, కొందరికి, సీరమ్, (రక్తం ) సేకరించి, పరీక్షలకోసము కడప రిమ్స్ కు, పంపడం జరిగింది, నరసాపురం, స్థానిక వైద్యులు డాక్టర్, పి.పుష్ప గారి ఆధ్వర్యంలో వారి సిబ్బంది చే ఉచిత వైద్య శిభిరం నిర్వహించి, దాదాపు 39 మందికి చిరు వ్యాధి గ్రస్తులకు వైద్యము చేసి ఉచితముగా మందులను ఇవ్వడం పంపిణీ చేయడం. జరిగింది, ఈ కార్యక్రమం లో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్, టి. నరసింహారెడ్డి, పోరుమామిళ్ల, శివశంఖర్ రెడ్డి, నిర్మల, శారద, హెల్త్ సూపర్ వైసర్, బాలయ్య, , సువార్త, ప్రతిభ, ల్యాబ్ టెక్నీషియన్, పి. సుబ్బరాయుడు,ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వార్డులోని ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి..!

## కమీషనర్ వి.నరసింహారెడ్డి



బద్వేల్, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ మార్నింగ్ వాక్‌లో భాగంగా సోమవారం పూసల వాడ సచివాలయం ను మునిసిపల్ కమీషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సచివాలయ పరిధిలో వార్డులోని ప్రజలు సమస్యల పరిష్కరిం చాలంటూ తమ కార్యాలయం సందర్శించినప్పుడు వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యల వివరాలు అడిగి వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. సిబ్బందికి సంబంధించిన మూవ్మెంట్ రిజిస్టర్,హాజరు పట్టిక, కంప్లైంట్ రిజిస్టర్, కుళాయి కనెక్షన్ లు రెగ్యులరైజ్ రిజిస్టర్ ఇంటి పన్నులు వసూళు రిజిస్టర్,హౌసింగ్ 2.0 అప్లికేషన్స్ వంటివి తనఖీ చేశారు. సిబ్బంది పనితీరు పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు ఇస్తూ. ఎంఎస్ఎంఇ సర్వే వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా సిబ్బంది తమ వార్డులలో గృహాలకు సంబంధించి కట్టవ లసినఅన్నీ రకాల పన్నులు సకాలంలో చెల్లించే విధంగా ప్రజలలో అవ గాహన కల్పించారు మీ వార్డు పరిధిలో ఎవరైనా వినియోగదారులు అక్రమంగా కొళాయి కనెక్షన్లు కలిగి ఉన్న వారిని గుర్తించి వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయించుకోవాలని వారికి తెరపాలన్నారు.పుర పాలక సంఘం అభివృద్ధికి సహకరించాలన్నారు. అనంతరం పుర పాలక సంఘంలో యస్. కే.డి.నగర్,మహబూబ్ నగర్, పూసలవాడ సచివాలయాల పరిధిలో పురపాలక రెవిన్యూ అధికారుతో పాటు పన్ను వసూ లు కార్యక్రమంలో పాల్గొన్నారు. పన్ను బకాయి దారులు చెల్లించకుండా నిర్ణయం నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామన్నారు ప్రజలుఅన్నీ రకాల పన్నులు సకాలంలో చెల్లించి పుర పాలక సంఘం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.అక్రమ కుళాయిలన్నీ కూడా రెగ్యులర్ చేయించు కోవాలని తెలిపారు.ఇప్పటికే కొంతమంది రెగ్యులర్ చేయించుకుంటున్నారు. రెగ్యులర్ చేయించుకోని వారి కుళాయిలు నిలుపుదల చేయాలని నీటి సరఫరా సిబ్బందిని ఆదేశిం చాడు. ఈ కార్యక్రమంలో కమీషనర్‌తో పాటు మునిసిపల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ షఫీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

18 నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గత 18 సంవత్సరాలుగా దిగ్విజయంగా
నడుపబడుతున్న నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : కడప, వ్యవసాయం, వేంపల్లి, ప్రొద్దుటూరు రూరల్, అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, జమ్మలమడుగు, అర్బన్, దువ్వూరు, వి.ఎన్.పల్లి, కొండాపురం, మైలవరం, పెద్దముడియం, బి. కోడూరు.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468

# ఎన్నికల హామీలను విస్మరిస్తున్న కూటమి ప్రభుత్వం

## - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ




మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : మంగళవారం జరుగుతున్న రాష్ట్రమంత్రివర్గ సమావేశంలో అంగన్వాడీ,ఆశా,మున్సిపల్,వాలంటీర్లు,భవన నిర్మాణ కార్మికులు,ఆటో వర్కర్లకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలపై చర్చించి హామీల అమలుకు కూటమి నాయకులు కృషి చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు.సోమవారం ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకుల సమావేశం స్థానిక సంతగేటు ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 5 నెలలు నిండినా ఇంతవరకు అంగన్వాడీ, ఆశా, మున్సిపల్, వాలంటీర్లు,భవన నిర్మాణ రంగం,ఆటో వర్కర్స్ కు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని,ఇప్పటికే అనేక ధపాలుగ నిర్వహించిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశాలు ఎవరి ప్రయోజనాలు కోసమని ఆయన ప్రశ్నించారు. ఇది మంచి ప్రభుత్వం అని ఇంటింటా స్టిక్కర్స్ అతికించుకుంటే మంచి ప్రభుత్వం అయిపోదని కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అంగన్వాడీ,భవణ నిర్మాణ కార్మికులు,ఆశా వర్కర్స్,ఆటో వర్కర్స్ రోడ్ల మీదకు వచ్చి ఎన్నికల హామీలను అమలు చేయాలని ఆందోళనలు చేస్తున్నారని డిసెంబర్ 12వ తేదీన అంగన్వాడీలు ఐక్యంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు సిద్ధమయ్యారని తెలిపారు.గ్రామ/వార్డు వాలంటీర్లకు ఇచ్చిన హామీ ప్రకారం గౌరవ వేతనం 10వేలు ఇవ్వాలని,వారికి వర్క్ కేటా యించాలి, భవణ నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని,ఆటో వర్కర్స్ కు ఇబ్బంది కలిగించే 21,31జోవో రద్దు చేయాలని, చిరుద్యోగులపై రాజకీయ వేదింపులు మానుకోవాలని,కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ వర్కర్లను రెగ్యులరైజ్ చేసి,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దేవా,ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మురళి,వెంకటరమణ,ఇక్బాల్,చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న చెయ్యేరు నది ప్రవాహం



రాజంపేట మేజర్‌న్యూస్ ఫైగల్ తుఫాన్ ప్రభావంతో పింఛా ప్రాజెక్టు నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో సోమవారం గుండ్లూరు వద్ద ఉన్నటువంటి చేయ్యేరు నది ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో చెయ్యేరు ప్రాంతం సమీపంలో ఉన్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పరవళ్ళు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని చూసేందుకు ప్రజలు భారీగా వెళ్లి చూస్తున్నారు. రాజంపేట నందలూరు ప్రజలు వృధాగా వెళుతున్న నీటిని చూసి గత హయాములో అధికారులు పాలకులుల నిర్లక్ష్యం వలన డ్యాం తెగిపోయి ఇప్పటికీ మూడు సంవత్సరాలు కావస్తున్న కూడా తెగిపోయిన డ్యాంకు ఇటువంటి మరమ్మత్తులు చేయకపోవడం కాగా ఈ విధం గా వరద నీరు వృధాగా పోవడంపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న గూగూటికోన

## - భక్తుల కోర్కెలు తీరుస్తున్న బండెన్న స్వామి - ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తున్న ఆలయ పీఠాధిపతి లక్ష్మీపతి స్వామి



బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం, బి.కొత్త కోట మండలం, బీరంగి గ్రామ పంచాయతీ, గూగూటికోనలో వెలసిన బండెన్న స్వామి ఆలయం ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం గా విరాజిల్లుతోంది. ఆలయ ధర్మకర్త పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ లక్ష్మీపతి స్వామి ఆలయాన్ని అపురూపంగా ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నారు. ఎక్కడాలేని విధంగా ఇక్కడ 51 అడుగుల ఎత్తైన శివుని విగ్రహంతోపాటు నూతనంగా 50 అడుగులు ఎత్తుతో ఆది శంకరాచార్యుని విగ్ర హాన్ని ఏర్పాటు చేశారు. బీరంగిలోని గూగూటికోన లో సందర్శించిన భక్తులు పరవశించి పోతున్నారు. ఆలయ ఆవరణంలో 221 మంది దేవతా మూర్తుల విగ్రహాలను ప్రతిష్టించడం భక్తులను విశేషంగా ఆకట్టు కుంటోంది. బండెన్న స్వామి ఆలయానికి భక్తులు వివిధ ప్రాంతాల నుంచి ప్రతి సోమవారం శుక్రవారం దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ. అన్నమయ్య జిల్లాతో పాటు చిత్తూరు, సత్యసాయి, కడప, అనంతపురం జిల్లాల తోపాటు కర్ణాటక రాష్ట్రంలోని కోలారు, చిక్‌బల్లాపూర్ ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు ఇక్కడికి విచ్చేస్తుంటారు. ఆలయంలో అనేక దేవతలను సందర్శించుకునే ఏర్పాట్లు చక్కగా చేయడంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు. సమీపంలోనే గోశాల ఏర్పాటు చేసి గోవులను పోషిస్తున్నారు. నూతనంగా పేదలు పెళ్ళిళ్ళు చేసుకోవడానికి సత్రం కూడా నిర్మించారు. కోన ప్రాంతంలో ఉండడంతో ఆలయం ఆధ్యాత్మికంగా ప్రశాంత వాతావరణంలో శివ నామస్మరణతో మార్మోగు తుంది. ఆలయాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దిన ఘనత ఆలయ ధర్మకర్త, పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ లక్ష్మీపతి స్వామికే దక్కుతుందని ప్రజలు, భక్తులు పేర్కొంటు న్నారు. ఈ సందర్భంగా సోమవారం స్వామి లక్ష్మీపతి మాట్లా డుతూ ఆలయ ఆవరణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రజలం దరిలో ఆధ్యాత్మిక భావన పెంపొందేలా ఆలయానికి వచ్చే భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. పేదలు పెళ్ళిళ్లు చేసుకోవడానికి సత్రాన్ని నిర్మించా మని తెలిపారు. ఇక్కడ వచ్చే భక్తులు ఎన్నో కోరికలతో వచ్చి స్వామివారిని దర్శించుకొంటే ఆ కోరికలు నెరవేరు తున్నాయని, దీంతో అధికసంఖ్యలో భక్తులు వస్తున్నారని తెలిపారు. ఇక్కడ వచ్చిన భక్తులకు పస్తు వెళ్లకూడదని ఉద్దే శ్యంతో అన్నదానం నిర్వహిస్తు న్నామని తెలిపారు. మున్ముం దు గూగూటికోనను మరింత అభివృద్ధి చేయడమే నా ముందుకు సాగుతున్నామని ఆయన చేశారు.

# కార్యాలయం ఉంది సిబ్బంది ఉండరు

## సాగునీటి శాఖ కార్యాలయం కొన్ని రోజుల నుంచి తెరుచుకొని వైనం



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం గత మూడు రోజుల నుండి వర్షాలు కురుస్తూ ఉన్నందువలన గుంజను నది పొంగి ప్రవహిస్తూ ఉంది అలాగే మండలంలోని అతి పెద్ద చేరువైన యల్లమ రాజు చెరువు నిండుకుండను తలపిస్తూ ఉంది చెరువులను కుంటలను వాగులను వంకలను పర్యవేక్షించవలసిన అధికారులు పర్యవేక్షించడం లేదని ప్రజలు తీవ్ర ఆగ్రహ వేషాలు వ్యక్తం చేస్తున్నారు ముఖ్యంగా సాగునీటి శాఖ నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనబడుతుంది చిట్వేలిలో సాగు నీటి శాఖ వారి కార్యాలయం ఉంది కానీ అక్కడ సిబ్బంది ఎవరు కనబడరు చిట్వేలి మండల ప్రజలు అధికారులను కలవాలి అంటే కచ్చితంగా కోడూరికి వెళ్లాల్సిందే ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నందువలన ఇప్పుడైనా చెరువులను పర్యవేక్షించవలసిన అధికారులు ఎక్కడ ఉన్నారని ప్రజలు తీవ్రస్థాయిలో ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు తమ బాధ్యతలను పూర్తిగా దూరంగా ఉండడం తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి కచ్చితంగా మండలానికి ఇన్చార్జి అధికారి ఉంటారు ఆయన మండలంలో ఉన్నటువంటి అన్ని చెరువులను పర్యవేక్షించాలి కానీ ఎంపీడీవో తాసిల్దార్ పోలీస్ సిబ్బంది అనునిత్యం పర్యవేక్షిస్తున్నారు తప్ప పర్యవేక్షించవలసిన అధికారులు ఎక్కడున్నారని ముఖ్యంగా సాగినటి శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు జిల్లా స్థాయి ఉన్నత అధికారులు తక్షణమే జోక్యంచేసుకొని చిట్వేలి మండలానికి ఇంచార్జ్ అధికారిగా ఉన్న వ్యక్తి కచ్చితంగా అందుబాటులోకి వచ్చి చెరువులు పర్యవేక్షించే విధంగా వారికి ఆదేశాలు జారీ చేయాలని అలా పర్యవేక్షించకుండా ఉంటేజరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే బాధ్యులు ఎవరని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# మంచూరి సూర్యనారాయణ రెడ్డికి రాష్ట్ర స్థాయి నామినేట్ పదవి ఇవ్వాలి

అట్లూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ నాలుగు దశాబ్దాల చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు కూటమిగా ఏర్పడి ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సంచలన విజయాన్ని సాధించి నూతన ప్రభుత్వా న్ని ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు ఈ ఎన్నికలు రెండు తెలుగు రాష్ట్రాల చరిత్రలో 'నభూతో ' అనిపించేలా ఫలితాన్ని సాధించి ఎన్డియే కూటమి రాష్ట్రంలో విజయాన్ని నమోదు చేసింది రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నామి నేటెడ్ పోస్టుల రెండు జాబితాలను విడుదల చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన నాయకులకు కార్యకర్తలకు తొలి ప్రాధాన్యం ఇస్తానని చెప్పడంతో టిడిపి నాయకులు కార్యకర్తల లో జోష్ వచ్చింది రాష్ట్రస్థాయి కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్ల పదవులు పార్టీ కోసం కష్టపడ్డ వారికి తగిన పదవులు ఇచ్చేదానికి టిడిపి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన వారినీ పరిగణ లోకి తీసుకుంటున్న నేపథ్యంలో రాష్ట్రస్థాయి నామినేట్ పదవికి అన్ని రకాల అర్హతలు ఉన్న నాయకుడు కడప జిల్లా బద్వేల్ నియోజకవ ర్గంలో ఈ మధ్య కాలంలో ఎక్కువగా వినిపించే పేరు 'సూర్య' బద్వేల్ నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు క్లాస్ 1 రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి ముందు వరుసలో ఉన్నారు ఆయనది బద్వేల్ నియోజకవర్గం లోని అట్లూరు మండలం వేమలూరు స్వగ్రామం స్వశక్తితో కష్టపడి చదువుకొని క్లాస్ వన్ రైల్వే కాంట్రాక్టర్ గా ఎదిగిన ఆయన ఎంతోమంది పేద ప్రజలకు సహాయం అందిస్తూ ప్రజలకు ఇంకా మంచి చేయాలనే ఉద్దేశంతో ప్రజా శ్రేయస్సే ధ్యేయం గా తెలుగుదేశం పార్టీతో రాజకీయ రంగ ప్రవేశం చేసి ఎంతోమంది పేద ప్రజలకు సేవా కార్యక్రమాల ద్వారా వారికి సహాయం అందిస్తు న్నారు దాదాపు 30 సంవత్సరాల నుండి నేటి వరకూ కూడా టిడిపి పార్టీకి అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నాడు ఎలక్షన్ల ముందు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగలం పాదయాత్ర ద్వారా నియోజకవర్గంలోకి అడుగుపెట్టినప్పటి నుంచి పూర్తయ్యే వరకు దిగ్విజయంగా పాదయాత్రను పూర్తి చేయడంలో క్రియాశీలక పాత్ర వహించారు అంతేకా కుండా నియోజ కవర్గ వ్యాప్తంగా కార్యకర్తలకు కష్టాల్లో ఉన్న పేద ప్రజలకు చెదోడు వాదోడుగా ఉంటున్నారు బద్వేల్ నియోజకవర్గ వ్యాప్తం గా ఉన్న ఏడు మండలాల్లోని



కార్యకర్తలు నాయకులు ప్రజల అందరికి కూడా ఎన్నో ఏళ్ల నుండి టీడీపీ పార్టీ లో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సహాయం అందిస్తున్నారు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు సూర్యనారాయణ రెడ్డికి రాష్ట్రస్థాయిలో నామి నేట్ పదవి ఇవ్వాలని కోరుకుంటున్నారు అందులో మరి ముఖ్యంగా అట్లూరు మండలంలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల కష్టాలను తీరుస్తున్నారు నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో గుడు లకు, అనారోగ్య కారణంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు ఇలాంటి నాయకున్ని మేము రాష్ట్రస్థాయిలో నామినేట్ పదవిలో చూడాలని అన్ని అర్హతలు ఉన్న సూర్యనారాయణ రెడ్డికి పదవి ఇవ్వాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి , రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను బద్వేల్ నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు, కార్యకర్తలు కోరుకుంటున్నారు ఇలాంటి నాయకుడు పదవి ఉంటే ఎంతోమంది పేద ప్రజలకు సహాయం అందుతుందని అభిప్రాయపడుతున్నారు.

# ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక విభాగం పులివెందుల అసెంబ్లీ ఇన్చార్జిగా షేక్.ఖాజామోదిన్



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల ప్రజా సంకల్ప వేదిక పరిధిలో అవినీతి నిరోధక విభాగం పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జిగా పులివెందుల గ్రామం SBI కాలనీ కి చెందిన షేక్.ఖాజామోదిన్‌ను నియమించినట్లు ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మదిరె రంగ సాయిరెడ్డి ప్రకటించారు. సోమవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ఒక లేఖలో రాష్ట్రంలోని పలు నియోజకవర్గాలకు అవినీతి నిరోధక విభాగం ఇన్చార్జిలను ప్రకటించారు. ఈ క్రమంలో పులివెందుల నియోజకవర్గం షేక్.ఖాజామోదిన్‌ను నియమించినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అవినీతి కార్యకలాపాలపై మరియు అవినీతికి పాల్పడుతున్న అధికారులపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేస్తామన్నారు. ఇన్చార్జిగా నియమితులైన షేక్.ఖాజామోదిన్ మాట్లాడుతూ ఇంతటి బాధ్యతను తనపై నమ్మకంతో అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు రంగ సాయి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పులివెందుల నియోజకవర్గ పరిధిలో అవినీతిని నిర్మూలించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ప్రజా సంకల్ప వేదిక సభ్యులకి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి 4శాతం నిధులు కేటాయించాలి

### వికలాంగుల రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు



గోపవరం, మేజర్‌న్యూస్ డిసెంబర్ 3న ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి నాలుగు శాతం నిధులు కేటాయించి సంక్షేమానికి పెద్దపీట వేయాలి అలాగే వికలాంగుల మంత్రిత్వ శాఖను వెంటనే ఏర్పాటు చేయాలి. ఎస్సీ ఎస్టీ బీసీ కమిషన్ ఏర్పాటు చేసినట్లే నేషనల్ వికలాంగుల కమిషన్ ఏర్పాటు చేయాలని వికలాంగుల రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు..వికలాంగుల కొరకు నూతన చట్టం ఏర్పాటు చేయటం జరిగింది కానీ అమలకు నోచుకోలేదు ఆ విధంగా ప్రభుత్వం తగు చట్టాన్ని పటిష్టం చేయాలని కోరారు రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులకు ఎన్టీఆర్ గృహాలలో ప్రత్యేక ప్రాధాన్యతను చూపిస్తూ మాకు వికలాంగుల కాలనీలను ఏర్పాటు చేసే విధంగా ఆదేశాలు ఇవాలి.. అర్హత ఉన్న ప్రతి దివ్యాంగుడికి ముడుచక్రాల వాహనాలు ఇవ్వాలి.. రాష్ట్రవ్యాప్తంగా చదువుకొని ఉద్యోగాలు ఉపాధి లేక చాలా అవస్థలు పడుతున్న దివ్యాంగులకు బ్యాక్ లాక్ ఉద్యోగాలు భర్తీ చేయాలి.. బద్వేలు ప్రాంతంలో సుమారు 5000 మంది వికలాంగులు ఉన్నారు ఇందులో చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న వికలాంగులకు సెంచరీ ప్లాంట్ లో ప్రత్యేకంగా ఉద్యోగ నియామకాలు ఏర్పాటు చేయాలి అని వారు ప్రభుత్వాన్ని కోరారు. డిసెంబర్ 3 ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ప్రభుత్వం ఘనంగా నిర్వహించుటకు ఈ సందర్భంగా డిమాండ్ ను పరిష్కరించుటకు ముందుకు రావాలని వారి సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో బద్వేల్ ఏరియా అధ్యక్షులు గొడుగునూరు బాలరాజు, గౌరవ సలహాదారులు గంగనపల్లి మురళి, మహిళా విభాగం అధ్యక్షురాలు ఎడ్లపల్లి నాగమణి, సభ్యులు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# దైవ సేవకులు పాస్టర్ మోసయ్య పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### క్రైస్తవ హక్కుల పరిరక్షణ దళం ప్రతినిధులు



కడప, మేజర్‌న్యూస్ : నిరంతరం దైవ సేవలో గడిపే పాస్టర్ మోషయ్యపై దాడి చేసిన వారిపై సత్వరమే చర్యలు చేపట్టి కఠినంగా శిక్షించాలని క్రైస్తవ హక్కులు పరిరక్షణ దళం ప్రతినిధులు స్టేట్ యూత్ అధ్యక్షులు ఇల్లూరి సురేష్, జిల్లా అధ్యక్షులు ప్రసాద్ లు కోరారు. సోమవారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ బాధితుడితోపాటు పలువురు దైవ సేవకులు పోలీసు ఉన్నతాధికారిని కలిసి సమస్యలను తెలియజేశారు. పాస్టర్ మోషయ్యపై అకారణంగా జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సంఘం, సమాజం బాగుండాలని దేవుని ప్రార్థించే పాస్టర్‌పై దాడి చేయడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. ఒక సమయంలో పాస్టర్ తనపై జరిగిన దాడి పట్ల ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించాడన్నారు. ఈ క్రమంలో తాము అండగా నిలబడి ముందుకు సాగడం జరిగిందన్నారు. ఈ విషయంగా గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు న్యాయం జరగలేదన్నారు. ప్రస్తుతం పోలీసు ఉన్నతాధికారిని కలిసి ఫిర్యాదు చేయడం, ఆయన సత్వరమే స్పందించేలా భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తిపై పోలీసు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ విషయంగా ప్రతి పాస్టర్ ముందుకు వచ్చి పోరాడేందుకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ హక్కులు పరిరక్షణ దైవ సేవకులు స్టేట్ సెక్రెటరీ చేసిన ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఫిలిప్, సెక్రెటరీ అబ్నర్, ప్రేమ్, సాలెం, రవికుమార్ విశ్వాసులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్లస్థలాలను కేటాయించాలి : వ్యకాస డిమాండ్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల రంగసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పేదలకు ఏళ్ల తరబడి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా పరిపాలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వెంటనే పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ జిల్లా ఉపాధ్యక్షులు వీరయ్య, గురయ్యాలు డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం పోరుమామిళ్ల తాసిల్దార్ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇల్లులేని నిరుపేదలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ వీరయ్య గురయ్య లు మాట్లాడుతూ పేదలు ఇల్లు లేక బాడుగ ఇళ్లలో నివాసం ఉంటూ నెల నెల వేల రూపాయలు చెల్లిస్తున్నాం అన్నారు. పేదవాడు ప్రతిరోజు కూలి పనికి పోయి తీసుకొచ్చిన డబ్బులు ఇంటి బాడుగలకే సరిపోతున్నది అని, అలాగే పిల్లలను చదివించుకోవాలన మూడు పూట్ల తినేదానికి కూడా డబ్బులు లేక పస్తులతో ఉన్నామన్నారు. రంగసముద్రం రెవెన్యూ పొలంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నా పేదవాడికి మూడు సెంట్ల స్థలం ఇచ్చే దానికి కాంగ్రెస్ టిడిపి వైసిపి ప్రభుత్వాలు ఇవ్వలేకపోవడం చాలా దారుణం అన్నారు. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం పేదల ఇళ్ల స్థలాల అర్జీలను పరిశీలించి విచారించి అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగసముద్రం రెవెన్యూ పొలంలో రాజకీయ పలుకుబడి కలిగిన వారు వందల ఎకరాలు ఆక్రమించుకొని ఉన్నారు. ఆ స్థలాలను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. పేదల ఇచ్చిన అర్జీలను వెంటనే విచారించాలని లేనియెడల తాసిల్దార్ కార్యాలయం దగ్గర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. జగనన్న కాలనీ ఇండ్లు లబ్ధిదారులకు మరమ్మత్తులు పూర్తి చేసి అప్పగించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇళ్ల స్థలాలు పేదలందరికీ ఇస్తామని వాగ్దానం చేసి గెలిచారు కాబట్టి అర్జీలు పెట్టుకున్న వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సత్యమయ్య, ఆరోగ్యం సత్యమ ఆరోగ్యం విజయమ్మ పాల్గొన్నారు. అనంతరం పోరుమామిళ్ల తాసిల్దారు చంద్రశేఖర్ రెడ్డి ఇళ్ల స్థలాల అర్జీలు స్వీకరించారు.

# పేదలకు రెండు ఎకరాల సాగు భూమి ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తాం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలి
### సాగు భూమి కి అర్హులైన పేదల జాబితా సిద్ధం చేయకపోతే కడప కలెక్టరేట్ ముట్టడి చేస్తాం
### సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల ఆర్డీవో కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య ఏపిజిఎస్, దళితకుల పోరాట సమితి డిహెచ్‌పిఎస్, దళిత డప్పు కళాకారుల సంఘం, డిడికెఎస్ ఆధ్వర్యంలో పులివెందుల రెవెన్యూ డివిజన్ పరిధిలోని 8 మండలాల్లోని సాగుభూమికి అర్హులైన సుమారు 500 మంది అర్జీ దారులతో చేసిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ. పాలక ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరచి అర్హులైన పేదలకు రెండు ఎకరాల సాగుభూమి కేటాయించడానికి నిరాకరిస్తూ ఏ పార్టీ అధికారంలో ఉన్న అధికారులు అధికార పార్టీ నేతల మాటున డీకేటి మాఫియాకు విలువైన ప్రభుత్వ, వంక, వాగు, రస్తా, చెరువు, అసైన్డ్ ,దేవాదాయ, ఇనాం, వక్స్ ,భూములను కట్టబెట్టి కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న నేపథ్యంలో అర్హులైన ఎస్టి, ఎస్సి, బిసి, మైనారిటీ, పేదలందరికీ రెండు ఎకరాల సాగు భూమి మంజూరు చేయాలని పులివెందుల ప్రాంతంలో గతంలో పోరాడి సాధించుకున్న ల్యాండ్ సీలింగ్ యాక్ట్ అడుగడుగునా వుల్లంగించబడుతోంది గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన రీ సర్వే 22 ఏ చట్ట సవరణ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలయితే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వ్యవసాయ కూలీల చేతుల ఉన్న భూములు కోల్పోయి ఒక్క ఎకరా భూమి కూడా పేదల చేతిలో మిగలదని బడుగు బలహీనవర్గాల పైన రాజకీయ ఆర్థిక సామాజిక వివక్ష చూపిస్తున్న పాలక ప్రభుత్వాలకు బుద్ధి రావాలంటే పోరాటమే శరణ్యమని పిలుపునిచ్చారు కడప జిల్లాలో ఉన్నటువంటి నాలుగు రెవిన్యూ డివిజన్ల పరిధిలో దశలవారి ఉద్యమంగా ఆయా డివిజన్లో ఉన్న అర్హులైన పేదల జాబితాను సిద్ధం చేయడానికి పార్టీల అధికారానికి బానిసలై వద్దు నిద్రలో ఉన్న అధికారులను తట్టిలేపడానికి ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఇప్పటికైనా అధికారులు మేల్కొని ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో అర్హులైన పేదల జాబితా సిద్ధం చేయాలని సిద్ధం చేసిన జాబితాలను అసైన్డ్ కమిటీకి సిఫార్సు చేయాలని డిమాండ్ చేశారు అలా లేని పక్షంలో ఈ జిల్లాలోని అర్హులైన పేదలను సంఘటితం చేసి పెద్ద ఎత్తున కడప కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు ఉంది ధర్నా అనంతరం పులివెందుల ఇన్చార్జి ఆర్డీవో అనురాధకి అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి బుక్కే శంకర్ నాయక్, జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కె మునయ్య, దళిత డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేసీ బాదుల్లా, పి చంద్రశేఖర్, సిపిఐ పులివెం దుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు సహాయ కార్యదర్శి కొత్తకాల్వ బ్రహ్మం, భాష,ఇమ్మానుయేలు, విద్యార్థి సంఘ నాయకులు చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల పవర్ ట్రాక్ షోరూం లో 60హెపీ లాంచ్

పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల పరిధిలోని సోమవారం పవర్ ట్రాక్ షోరూం ఓనర్ హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో పవర్ టాక్ 60 హెపీ డోజర్ ట్రాక్టర్ ఎగువపల్లి దుబ్బల గంగాధర్ రెడ్డి కొనుగోలు చేయగా సోమవారం సాయంత్రం లాంచ్ చేసినట్టు పవర్ ట్రాక్ షోరూం ఓనర్ హేమంత్ రెడ్డి అన్నారు. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ పవర్ టాక్ 60 హెపీ డోజింగ్ కానీ మడకలకు కానీ బలే శక్తివంతంగా లాగుతుందని,అలాగే మైలేజ్ కూడా అన్ని ట్రాక్టర్ల పైన ఎక్కువ మైలేజ్ వస్తుందని అందుకనే మా పవర్ టాక్ టాక్టర్లు ఎక్కువ సేల్ అవుతున్నట్టు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలోపవర్ టాక్ షో రూమ్ సిబ్బంది, ఎగువపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

